మన
# క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...






Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 149 | మంగళవారం 29 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-


## ఆ ఇద్దరికీ సీఎంలు అయ్యే అర్హత ఉంది..

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



తెలంగాణ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పదవికి పోటీ పడే నాయకుల గురించి చర్చ జరగడం సహజం. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. చాలా మంది సీనియర్ సీఎం పదవి కోసం పోటీ పడ్డారు. చివరకు ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని అధిష్ఠానం ఖరారు చేసింది. పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న రేవంత్.. ప్రజాకర్షణ, వాక్చాతుర్యం, పార్టీ శ్రేణుల్లో ఆయనకున్న పట్టును సానుకూల అంశాలుగా మలుచుకొని సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అయితే రేవంత్ కాకుండా సీఎంగా ఎవరికి అవకాశాలున్నాయనే దానిపై తాజాగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

2 లో

# భారత సైన్యం సిద్ధంగా ఉంది..

### రాజ్‌నాథ్ ప్రకటన



ప్రధాని నరేంద్ర మోడీ తో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భేటీ అయ్యారు. జమ్మూకశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడి , ఆ తదుపరి చర్యలపై 40 నిమిషాల పాటు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. భారత సైన్యం దేనికైనా సిద్ధంగా ఉందని ప్రధాని మోడీతో రాజ్‌నాథ్ చెప్పారు. త్రివిధ దళాలు చాలా ఉత్సాహంగా ఉన్నాయని అన్నారు. కాగా, పెహల్గాం ఉగ్రదాడిలో దాదాపు 28 మంది టూరిస్టులను మృతిచెందారు. ఇది పాక్ దుశ్చర్యగా భావించిన కేంద్రం.. పాకిస్తాన్‌పై ఆంక్షలు విధించింది.

2 లో

## తెలంగాణకు తీరని అన్యాయం చేసింది కేసీఆరే: ఉత్తమ్



కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు.

2 లో

# నేను సీఎం అయిన రెండో రోజే కేసీఆర్‌కు గుండె పగిలింది



- రాహుల్ గాంధీకి నాకు మంచి మైత్రి ఉంది
- ఇది ఎవరో నమ్మాల్సిన అవసరం లేదు
- రాహుల్ గాంధీకి.. నాకు తెలిస్తే చాలు..
- బయట ఎవరేం అనుకుంటున్నారు అనేది నాకు అనవసరం : సీఎం రేవంత్‌రెడ్డి

2 లో

బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిన్న వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ భారీ సభ నిర్వహించారు. ఈ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాల్గొని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకే (కే.కేశవరావు) దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్ఠానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు.

తాను సీఎం అయిన రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిపోయిందని ఆరోపించారు. ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న అనర్థాలకు కేసీఆర్ బాధ్యత వహించాలని, రాష్ట్ర ఖజానాను లూటీ చేసింది కేసీఆర్ ని ఆయన మండిపడ్డారు. ఆయన స్పీచ్ అంతా అక్కసుతో నిండి ఉందని విమర్శించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు.

ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కేటీఆర్, హరీష్ రావులను చిన్నపిల్లలుగా పేర్కొన్న వ్యాఖ్యలు కూడా కేసీఆర్ తీరుని ప్రతిబింబిస్తున్నాయని చెప్పారు.

# ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతాం: కేటీఆర్



: తెలంగాణలో తిరిగి అధికారంలోకి వచ్చేది భారాసనేనని, రజతోత్సవ సభకు లక్షలాదిగా వచ్చిన ప్రజలు చెప్పిన సందేశం ఇదేనని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తితో ఆదివారం జరిగిన భారాస రజతోత్సవ సభపై భారాస నాయకులు, కార్యకర్తలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

"భారాస రజతోత్సవ సభ విజయవంతం చేసిన తెలంగాణకు ధన్యవాదాలు. దేశ రాజకీయ చరిత్రలో అతిపెద్ద సభల్లో ఒకటిగా నిలిచిపోతుంది. నిన్నటి సమావేశం రజతోత్సవ కార్యక్రమాలకు ప్రారంభం మాత్రమే. ఇకపై తానే ముందుండి పోరాడతానని కేసీఆర్ ప్రకటించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి. రాష్ట్ర ప్రభుత్వానికి తగిన సమయం ఇచ్చాం. ఇకపై ప్రతి అంశంపై ప్రభుత్వాన్ని వెంటాడుతాం. ప్రభుత్వ అరాచకాలను మరింతగా ఎండగడతాం"అని కేటీఆర్ అన్నారు

# టైమ్, డేట్ ఫిక్స్ చేయండి.. ఎక్కడికి రమ్మన్నా వస్తా..

### కేసీఆర్‌కి టీపీసీసీ అధ్యక్షుడు సవాల్!



- బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్
- తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్
- కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధం
- టైం వేదిక మీరే డిసైడ్ చేయండి..
- చర్చకు ఎక్కడికి రమ్మన వస్తా?
- మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు

2 లో

# ఇక అమరావతి అభివృద్ధి అన్‌స్టాపబుల్..



- విట్ యూనివర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 - స్టార్టప్ ఎక్స్‌పో'కు హాజరు..
- వైజాగ్ లో గూగుల్ సెంటర్ వస్తుంది..
- కొత్త ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తి కానుంది..
- ప్రధాని నేతృత్వంలో మెకిన్ ఇండియా ముందుకు వెళ్తున్నాం..
- దేశంలోనే కర్నూల్ లో డ్రోన్ సిటీ నిర్మాణం చేస్తున్నాం..


## 'కేసీఆర్.. మేం అనుకుంటే మీ కంటే డబుల్ మీటింగ్ పెడతాం'



బీఆర్ఎస్ రజతోత్సవ సభలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అసలు కేసీఆర్ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదంటూ విమర్శించారు కోమటిరెడ్డి. నల్లగొండ కలెక్టరేట్ లో అదనపు బ్లాక్ కు శంకుస్థాపన చేసిన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

2 లో

## గ్రూప్-1 నియామకాలపై అప్పీలు దాఖలు చేసిన టీజీపీఎస్సీ





తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీ అప్పీలు దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై సీజే ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టనుంది. గ్రూప్ 1 నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

2 లో

## నేటిమాట

పనికి పరిమితులు, కొలమానాలు లేవు. చెయ్యాలన్న చిత్తశుద్ధి, పట్టుదల ఉంటే చాలు.



- రామోజీరావు

## కేంద్ర ప్రభుత్వం వెంటనే కాల్పుల విరమణకు పిలుపునివ్వాలి: ఎమ్మెల్సీ కవిత



కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నక్సలైట్లను పూర్తిగా అంతమొందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. ఈ మేరకు డెడ్ లైన్ పెట్టుకొని మరి నక్సలైట్లపై ఉక్కుపాదం మోపుతోంది. ఇందులో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో ఆపరేషన్ కాగర్ పేరుతో కర్రిగుట్టలను చుట్టు ముట్టిన భద్రతా దళాలు .. మావోయిస్టుల కోసం గత ఆరు రోజులుగా గాలింపు చర్యలు చేపడుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మానవ హక్కుల సంఘాలు ఈ ఆపరేషన్ కాగర్ ను నిలిపివేసిన.. శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నారు.

2 లో

## సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యతలు..

సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యత అప్పగించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ(ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) వైస్ ఛైర్మన్ గా శాంతి కుమారి పేరును ప్రభుత్వం ప్రకటించింది. సీఎస్ పదవి విరమణ తర్వాత.. ఆమె ఈ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది.



2 లో

## కేసీఆర్ గతాన్ని మర్చిపోయారా? 'డూప్లికేట్ గాంధీ' కామెంట్స్ పై జగ్గారెడ్డి ఫైర్



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతాన్ని మర్చిపోయి మాట్లాడుతున్నారని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. రాహుల్ గాంధీపై మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్ కు లేదన్నారు. సోమవారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి నిన్న బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభలో డూప్లికేట్ గాంధీలు అంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

2 లో

KR TV మన క్రాంతి
ఇది వాస్తవ పత్రిక...



## కేసీఆర్ గతాన్ని మర్చిపోయారా? 'డూప్లికేట్ గాంధీ' కామెంట్స్ పై జగ్గారెడ్డి ఫైర్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గతాన్ని మర్చిపోయి మాట్లాడుతున్నారని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. రాహుల్ గాంధీపై మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్ కు లేదన్నారు. సోమవారం గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి నిన్న బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభలో డూప్లికేట్ గాంధీలు అంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ వయసులో పెద్ద వారని మాట్లాడే ముందు ఆచితూచి మాట్లాడాలన్నారు. రాహుల్ గాంధీ కుటుంబానికి ఓ చరిత్ర ఉందని ఆ కుటుబంపై కేసీఆర్ మాట్లాడి తనకున్న కొద్దిపాటి గౌరవాన్ని కోల్పోవద్దని అన్నారు. రాష్ట్ర విభజన జరాగాలని రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఇంటి చుట్టూ తిరిగిన రోజులు కేసీఆర్ మర్చిపోయారా అని ప్రశ్నించారు. తెలంగాణ విభజన కోసం ఒప్పించేందుకు నెలల తరబడి వారి కోసం ఢిల్లీలో ఎదురు చూసిన రోజులు మర్చిపోయారా? రాష్ట్ర విభజనకు ముందు వాళ్లు ఒరిజినల్ గాంధీలు ఇప్పుడేమో డూప్లికేట్ గాంధీలా ఇదేనా కేసీఆర్ మీరు నేర్చుకున్న రాజకీయ విలువలు అని ప్రశ్నించారు. రాజకీయాల్లో హీరో, విలన్ అన్ని కాంగ్రెస్ పార్టీనే అన్నారు. ప్రజల కోసం హీరో పాత్ర, ప్రతిపక్షాల పాలిట విలన్ల పాత్రలో మేమే ఉంటామన్నారు.

## ఇక అమరావతి అభివృద్ధి అన్‌స్టాపబుల్..

ఇక అమరావతి అభివృద్ధి అన్?స్టాపబుల్ అన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. రాజధాని అమరావతిలోని విట్ యూనివర్సిటీలో నిర్వహిస్తోన్న 'వి లాంచ్‌పాడ్ 2025 %-% స్టార్టప్ ఎక్స్‌పో'కు హాజరైన సీఎం.. యూనివర్సిటీ ప్రాంగణంలో గాంధీజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశ్?ముఖ్ బ్లాక్ నూతన భవనాలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇక అమరావతి అభివృధి ఆన్ స్టాపబుల్.. వైజాగ్ లో గూగుల్ సెంటర్ వస్తుంది.. కొత్త ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తి కానుంది. ప్రధాని నేతృత్వంలో మేకిన్ ఇండియా ముందుకు వెళ్తున్నాం.. దేశంలోనే కర్నూల్ లో డ్రోన్ సిటీ నిర్మాణం చేస్తున్నాం.. సాటిలైట్ కూడా ఇక్కడ నుండి పంపే ఏర్పాటు చేస్తున్నాం.. విద్యార్థుల సాంకేతికతను అందిపుచ్చుకోండి.. దేశం అభివృధిలో సాంకేతికత కీలకం అన్నారు.

29 వేల మంది రైతులు అమరావతికి భూములు ఇచ్చారు.. వాళ్లలో కొందరిని దత్తత తీసుకోమని కోరుతున్నా అన్నారు సీఎం చంద్రబాబు.. విద్యార్థులు చాలా ఉత్సాహంగా ఉన్నారు.. విద్యార్థుల తెలుగు దేశం జెండా తీసుకు వచ్చారు.. అయితే, విద్యార్థులకు రాజకీయాలు అవసరం అన్నారు. 2019లో టీడీపీ అధికారంలోకి వచ్చి ఉంటే విట్ మరో లా ఉండేది.. ల్యాండ్ పూలింగ్ అనే వినూత్న పద్ధతిలో అమరావతికి భూములు సేకరించాం.. వేల కోట్ల విలువైన భూములకు డబ్బు లు లేకుండా రాజధాని నిర్మాణం చేస్తున్నాం అని తెలిపారు.. ఇక, విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీఎం సమాధానం ఇస్తూ.. రైట్ మైండ్ సేట్ తో ఎందరో మహానుభావులుగా ఎదిగారు.. ఒకసారి విఫలమైనా.. మరో సారి ముందుకు పోండి.. విఫలమైనామని నిరుత్సాహ పడకండి అని సూచించారు..

మే 2న ప్రధాని మోడీ అమరావతికి వస్తున్నారు.. మళ్లీ అమరావతి పనులు ప్రారంభం అవుతాయి అని తెలిపారు చంద్రబాబు.. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పారదర్శకత తీసుకొచ్చాం.. రాబోయే రోజుల్లో భవిష్యత్తు అంతా ఏఐదే.. నేనెప్పుడూ భవిష్యత్తు టెక్నాలజీ గురించి మాట్లాడుతా.. దాన్ని అందిపుచ్చుకున్న వాళ్లు అభివృద్ధి చెందుతారని వెల్లడించారు.. కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా.. భారత్‌తో పెట్టుకుంటే ఎవరైనా మటాష్ అయిపోవాల్సిందే అని హెచ్చరించారు.. ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ప్రజలంతా సంఘటితం కావాలి అని పిలుపునిచ్చారు.. స్వర్ణాంధ్ర-2047కు రోడ్ మ్యాప్ సిద్ధం చేశాం.. విద్యార్థుల భవిష్యత్ ఇచ్చేందుకు ఏమి చేయాలో చేస్తాం.. విశ్వనాధన్ 20 ఏళ్ళ పాటు పార్లమెంటు లో ఉన్నారు.. 170 మందితో విట్ ను వెల్లూరు లో ప్రారంభించారు.. 2014 లో మీరు గెలిస్తే రాజధానిలో విట్ ఏర్పాటు చేస్తామని విశ్వనాథ%శ్% అన్నారు.. అన్నట్లే అమరావతిలో విట్ ఏర్పాటు చేశారు.. భవిష్యత్ ఐటీ అని చెప్పి ఐటీని అభివృధి చేశాం. ప్రపంచంలోనే హైదరాబాద్ ఐటీ హబ్ గా తీర్చిదిద్దాం.. తెలుగు వారు ప్రపంచ%శ్% లో ట్రెండ్ సెట్ చేశారు.. అమరావతి త్వరలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ త్వరలో ఏర్పాటు చేస్తున్నాం.. ఐటీ ద్వారా తెలుగు ట్రెండ్ సెట్టర్ గా ఉన్నారు.. అమరావతి విట్ లో 95 శాతం ప్లేస్ మెంట్స్ వస్తున్నాయి .. ఉద్యోగాలతో సంతృప్తి చెందవద్దు.. మీరే ఉద్యోగాలు ఇచ్చే విధంగా మీరు ఎదగాలి.. అమరావతి తో పాటు రాష్ట్రంలో 5 చోట్ల రతన్ టాటా ఇన్నోవేటివ్ హబ్ లు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు..

## వాటికి సమాధానం చెప్పలేకే మంత్రుల కారుకూతలు.. మాజీమంత్రి హాట్ కామెంట్స్

కేసీఆర్ ప్రసంగం పై సమాధానం చెప్పలేక మంత్రులు కారుకూతలు కూస్తున్నారని మాజీమంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కామెంట్ చేశారు. ఆదివారం వరంగల్ జిల్లా ఎల్కతుర్తి వేదికగా జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ గురించి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలపై సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆయన.. అంచనాలకు మించి బీఆర్ఎస్ సభ విజయవంతం అయ్యిందని, కాంగ్రెస్ 17 నెలల పాలనా వైఫల్యాలు, అబద్ధపు హామీలు, దౌర్జన్యాలకు చెంపపెట్టు ఈ సభ అని విమర్శించారు.

అలాగే 17 నెలలలో తెలంగాణను అన్ని రంగాల్లో ఆగం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ ప్రశ్నించారని, అంశాలవారీగా వాటికి సమాధానం చెప్పలేని మంత్రులు కారుకూతలు కూస్తున్నారు.. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేగాక రజతోత్సవ సభతో యావత్ తెలంగాణ కేసీఆర్ వెన్నంటి ఉందని ప్రజలు రుజువు చేశారని, కాంగ్రెస్ పార్టీ అధికారం గుప్పిట్లో పెట్టుకుని సభ సజావుగా సాగకుండా, ప్రజలు సభకు రాకుండా ఎన్ని అడ్డంకులు సృష్టించినా జనసునామీ ముందు వారి ఆటలు సాగలేదని చెప్పారు. మండుటెండలను లెక్కచేయకుండా లక్షలాదిగా తరలివచ్చిన తెలంగాణ ప్రజలకు, ఉమ్మడి పాలమూరు ప్రజలకు, వనపర్తి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇక వరంగల్ ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రజలకు, కార్యకర్తలు, నేతలు, అభిమానులు అందరికి మాజీమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## టైమ్, డేట్ ఫిక్స్ చేయండి.. ఎక్కడికి రమ్మన్నా వస్తా.. కేసీఆర్‌కి టీపీసీసీ అధ్యక్షుడు సవాల్!

బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ %-% బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు.

బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు ఉందని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రపన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ బిక్షతో ముఖ్యమంత్రి అయ్యావు అంటూ కేసీఆర్‌ను విమర్శించారు. "గాంధీ కుటుంబం పెట్టిన రాజకీయ భిక్షతో దొంగ పాస్ పోర్టుల బిజినెస్ చేసుకునే మీ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కేసీఆర్ కి వెన్నతో పెట్టిన విద్య. పదేళ్లలో మీరు 60 వేల ఉద్యోగాలు ఇస్తే. మేము ఏడాదిలో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కేసీఆర్ కి గుండెల్లో గుబులు మొదలైంది. కేటీఆర్, హరీష్ రావు, కవిత ఆడుతున్న మూడు ముక్కల ఆటతో కేసీఆర్‌కి మతి భ్రమించింది." అని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు.

## నేను సీఎం అయిన రెండో రోజే కేసీఆర్‌కు గుండె పగిలింది

మొదటి పేజీ తరువాయి

నాకు రాహుల్ గాంధీతో మంచి మైత్రి ఉందని, ఇది ఎవరు నమ్మినా, నమ్మకపోయినా నాకు పరవాలేదన్నారు. రాహుల్ గాంధీకి.. నాకు తెలిస్తే చాలు.. బయట ఎవరేం అనుకుంటున్నారు అనేది నాకు అనవసరమని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేయలేకపోయిన విషయాన్ని గుర్తు చేశారు.

కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు.

## ఆ ఇద్దరికీ సీఎంలు అయ్యే అర్హత ఉంది..

మొదటి పేజీ తరువాయి

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి

ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నేతలు, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు సీఎం అయ్యే అర్హత ఉందని అన్నారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో అదనపు బ్లాక్ భవన నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన రాజగోపాల్ రెడ్డి ఈ మేరకు సంచలన కామెంట్స్ చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు ముఖ్యమంత్రి అయ్యే అర్హత 100 శాతం ఉందని చెప్పారు. ఈ ఇద్దరి నాయకత్వంలో జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకుంటున్నామని చెప్పారు. కాగా, గతంలోనూ ఇదే తరహా కామెంట్స్ రాజగోపాల్ రెడ్డి చేశారు. తాజాగా ఆయన చేసిన కామెంట్స్ అధికార కాంగ్రెస్ పార్టీలో చర్చకు దారి తీశాయి.

ఇక ఇదే సమావేశంలో పాల్గొని ప్రసంగించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. ఒకే కుటుంబం పదేళ్లు పాలనలో ఉండి రాష్ట్రాన్ని నాశనం చేసిందని ఆరోపించారు. కుటుంబ పాలన, అవినీతితో రాష్ట్రాన్ని దివాలా తీయించారని పేర్కొన్నారు. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి, బీఆర్ఎస్ నేతలు వ్యక్తిగత లాభాలు పొందారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యతలో లోపం రావడం, మూడేళ్లలోనే నిర్మాణాలు ధ్వంసం కావడం నేతల కమీషన్ పాలిటిక్స్ కారణమని ఆరోపించారు. లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేసిన మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని NSDA నివేదికలో పేర్కొనిందని గుర్తు చేశారు

## భారత సైన్యం సిద్ధంగా ఉంది.. రాజ్‌నాథ్ ప్రకటన

మొదటి పేజీ తరువాయి

వ్యాపార సంబంధాలను తెంచుకోవడంతో పాటు ఇండియాలో ఉన్న పాకిస్తానీలు తక్షణమే దేశాన్ని విడిచి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు పాక్ కూడా భారత్‌పై ఆంక్షలు విధించింది. పాక్‌లో స్థిరపడిన భారతీయులను అక్కడినుంచి బలవంతంగా పంపిచేస్తున్నారు. ఈ క్రమంలోనే రెండు దేశాల మధ్య యుద్ధ మేఘాలు కుమ్ముకుంటున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు.. టూరిస్టులపై కాల్పులు జరిపిన టెర్రరిస్టుల కోసం భద్రతా బలగాలు విస్తృతంగా గాలిస్తున్నాయి. ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆర్మీ, సీఆర్పీఎఫ్ బలగాలు పహల్గాం చుట్టుపక్కల అడవులను జల్లెడ పడుతున్నాయి.

## సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యతలు..

సీఎస్ శాంతి కుమారికి కీలక బాధ్యత అప్పగించారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ(ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) వైస్ ఛైర్మన్ గా శాంతి కుమారి పేరును ప్రభుత్వం ప్రకటించింది. సీఎస్ పదవి విరమణ తర్వాత.. ఆమె ఈ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది.

కాగా.. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెల 30 పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొత్త సీఎస్ నియామకంపై గత కొంత కాలంగా ప్రభుత్వం తీవ్ర కసరత్తు చేసింది. సీనియారిటీ జాబితా ప్రకారం.. రామకృష్ణారావుతోపాటు ఆరుగురు అధికారులు రేసులో నిలిచారు. వారందరి పేర్లను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం సమర్థత, అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావును సీఎస్‌గా నియమించాలని నిర్ణయించింది.

## మార్చి 2026కు ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేస్తాం!

మార్చి 2026 నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో కాల పరిమితి పొడిగింపు చేశాం అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయని, హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే ఆలోచనతో దాదాపు రూ.422 కోట్లతో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే దాదాపు 57 శాతం పనులు పూర్తయ్యాయి కానీ కీలకమైన పనుల్లో జాప్యం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయని మంత్రి చెప్పుకొచ్చారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులను మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్ పర్యవేక్షించారు.

'మార్చి 2026 నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో కాలపరిమితి పొడిగింపు చేశాం. గత ప్రభుత్వంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయి. ఫిషింగ్ హార్బర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే ఆలోచనతో దాదాపు రూ.422 కోట్లతో నిర్మాణం చేపట్టడం జరిగింది. ఇప్పటికే దాదాపు 57 శాతం పనులు పూర్తయ్యాయి కానీ కీలకమైన పనుల్లో జాప్యం జరిగింది. మార్చి 2026 నాటికి ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేయాలనే లక్ష్యంతో 2వ సారి కాలపరిమితి పొడిగింపు చేశాం. దాదాపు రూ.3500 కోట్లతో ఈ 9 ఫిషింగ్ హార్బర్లు అన్ని పూర్తి చేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్ పూర్తయిన తర్వాత ఈ ప్రాంతాన్ని టూరిజం హాబ్‌గా తీర్చిదిద్దాలని మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారు' అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.

'కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాతే ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయి. పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పురోగతిపై మేము ప్రతీ నెలా సమీక్షలు చేస్తున్నాం. స్థానిక మంత్రి, కలెక్టర్ ఆధ్వర్యంలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం. మార్చి 2026కు ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేసి, ప్రజలకు అంకితం చేస్తాం. సీ మౌత్ సమస్యపై టెక్నికల్‌గా పరిష్కరించేందుకు చెన్నైకి పంపించాం. అది వచ్చే 45 రోజుల్లో వస్తోంది, వచ్చిన తర్వాత సీ మౌత్‌ను కూడా పూర్తి చేస్తాం' అని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చెప్పారు.

## 'కేసీఆర్.. మేం అనుకుంటే మీ కంటే డబుల్ మీటింగ్ పెడతాం'

బీఆర్ఎస్ రజతోత్సవ సభలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అసలు కేసీఆర్ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదంటూ విమర్శించారు కోమటిరెడ్డి. నల్లగొండ కలెక్టరేట్ లో అదనపు బ్లాక్ కు శంకుస్థాపన చేసిన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

దీనిలో భాగంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'తెలంగాణకు కాంగ్రెస్ విలన్ అని కేసీఆర్ అంటున్నాడు. సోనియా గాంధీ కాలు మొక్కాడు కేసీఆర్. కేసీఆర్ నీది నోరా.. మోరీనా?, తెలంగాణను మొత్తం దోచుకుతిన్నారు. దళితుడిని సీఎం చేస్తానని , మూడెకరాలు ఇస్తానని మోసం చేయలేదా ?, కేసీఆర్.. మేం అనుకుంటే నల్గగొండలో నీకంటే డబుల్ మీటింగ్ పెడతాం. ధరణితో ఏం మోసాలు చేశారో అన్నీ బయటపడతాయి' అని మంత్రి కోమటిరెడ్డి విమర్శించారు.

తెలంగాణ.. బీఆర్ఎస్ సొంతం కాదు

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ సొంతం కాదనే విషయం తెలుసుకుంటే మంచిదని విమర్శించారు. 'వందల కోట్ల అవినీతి సొమ్ముతో మీటింగ్ పెట్టుకున్నారు. జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు ఉత్తమ్, కొమటిరెడ్డి సీఎం స్థాయి నాయకులు. ప్రజలు కేసీఆర్ ను కోరుకుంటున్నారంటే నవ్వుకుంటున్నారు. నిన్ను ఫాంహౌస్ కు ఎందుకు పరిమితం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదు. దమ్ముంటే రా.మీరు నిర్మించిన ప్రాజెక్టులు ఎందుకు కూలిపోతున్నాయి.

కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లు ఎలా దోచుకున్నారో లెక్కలు చెప్తున్నాం. వెయ్యి జన్మలు ఎత్తినా బీఆర్ఎస్ అధికారంలోకి రాదు. బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. పదేళ్లలో జిల్లా అభివృద్ధి కుంటుపడింది. జిల్లాలో రైతులకు మేలు జరగలేదు. బీఆర్ఎస్ ఆగం చేసిన తెలంగాణను కాంగ్రెస్ గాడిలో పెడుతోంది. తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో మంచి జరుగుతుంది. కానీ బీఆర్ఎస్ కుటుంబ పాలనలో కాదు. తెలంగాణ కోసం కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి పదవిని త్యాగం చేశారు. నిన్నా మొన్న రాజకీయాల్లోకి వచ్చినోళ్లు కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి గురించి ఏదేదో మాట్లాడుతున్నారు' అని మండిపడ్డారు.

## గ్రూప్-1 నియామకాలపై అప్పీలు దాఖలు చేసిన టీజీపీఎస్సీ

మొదటి పేజీ తరువాయి

మెయిన్స్ పరీక్షల మూల్యాంకనం సరిగా చేయలేదని, పరీక్ష కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు పాటించలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై ఇటీవల విచారణ చేపట్టిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు ధర్మాసనం.. నియామకాలు తాత్కాలికంగా నిలిపివేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. ధ్రువపత్రాల పరిశీలన చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీజే ధర్మాసనంలో టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేసింది. సీజే ధర్మాసనంలో అప్పీలు దాఖలు చేసినట్లు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది సింగిల్ బెంచ్‌కు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇదే అంశంపై ఇవాళ జరగాల్సిన విచారణను జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు బుధవారానికి వాయిదా వేశారు

## తెలంగాణకు తీరని అన్యాయం చేసింది కేసీఆరే: ఉత్తమ్

కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు.

"గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం.

ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోంది" అని ఉత్తమ్ అన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వెంటనే కాల్పుల విరమణకు పిలుపునివ్వాలి: ఎమ్మెల్సీ కవిత

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నక్సలైట్లను పూర్తిగా అంతమొందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. ఈ మేరకు డెడ్ లైన్ పెట్టుకొని మరి నక్సలైట్లపై ఉక్కుపాదం మోపుతోంది. ఇందులో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో ఆపరేషన్ కాగర్ పేరుతో కర్రిగుట్టలను చుట్టు ముట్టిన భద్రతా దళాలు .. మావోయిస్టుల కోసం గత ఆరు రోజులుగా గాలింపు చర్యలు చేపడుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మానవ హక్కుల సంఘాలు ఈ ఆపరేషన్ కాగర్ ను నిలిపివేసిన.. శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా బీఆర్ఎస్ రజతోత్సవ సభలో మాజీ సీఎం కేసీఆర్ ఈ ఆపరేషన్ కాగర్‌ను ఉద్దేశించి మాట్లాడారు.

ఇందులో భాగంగానే తెలంగాణ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. నక్సల్స్ తో శాంతి చర్చలు జరపాలని, ఆపరేషన్ కాగర్‌ను ఆపాలని %దీ=ూ% అధ్యక్షుడు కె. చంద్రశేఖర్ రావు కేంద్రాన్ని కోరారని గుర్తు చేశారు. అలాగే "ఛత్తీస్‌గఢ్‌లో ఆపరేషన్ కాగర్ జరుగుతోంది. మా పార్టీ, మేము నక్సలిజం యొక్క భావజాలాన్ని సంభాషణ ద్వారా మాత్రమే నిర్మూలించాలి, బలప్రయోగం ద్వారా కాదు అని గట్టిగా విశ్వసిస్తున్నాము. భారతదేశం నక్సలిజానికి రాజకీయ పరిష్కారాన్ని కనుగొనాలి. కేంద్ర ప్రభుత్వం వెంటనే కాల్పుల విరమణకు పిలుపునివ్వాలని, నక్సలైట్ల ను చర్చలకు ఆహ్వానించాలని నేను నమ్ముతున్నాను. ఈ దేశంలోని ప్రతి పార్టీ ఈ లక్ష్యానికి మద్దతు ఇస్తుందని నేను చాలా నమ్మకంగా ఉన్నాను..." అని చెప్పుకొచ్చారు.

# జైపూర్ మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అగ్రకులాలకే పెద్దపీట

**■భూములు వాహనాలు ఉన్నవారికి అవకాశం ■ పేద ప్రజలకు ఇవ్వాలని పలువురి డిమాండ్**




జైపూర్ మండలం ఎప్రిల్ 28 (క్రాంతిన్యూస్ ): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు జైపూర్ మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో పేద బడుగు బలహీన వర్గాలకు ఇవ్వవలసిన ఇండ్లను అగ్రకుల నాయకులకు అందులో ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులకు 5 ఎకరాల వరి పొలం ట్రాక్టర్లు లారీలు కార్లు ఉన్న వారిని ఎంపిక చేసినట్టు మండలంలో జోరుగా చర్చ జరుగుతుంది. కొంతమంది మేము ప్రభుత్వానికి సంబంధించిన వ్యక్తులమని మేము ఆఫీసర్లతో మాట్లాడుకుంటామని ఆయా గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులను బెదిరించి మరి ఇందిరమ్మ ఇళ్లలో పేర్లు రాపిచ్చుకున్నట్టు గుసగుసలు వినబడుతున్నాయి ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామాలలో నివసించే బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి ఒంటరి మహిళలకు ఇంతకుముందు ఇందిరమ్మ ఇల్లు తీసుకొని సభ్యులకు ఇండ్ల కేటాయింపు చేసి పేద ప్రజలకు ఇంటి నిర్మాణంలో సహకరించగలరని మండలంలోని ప్రజలు నాయకులను అధికారులను కోరుతున్నారు.

# అన్ని వర్గాల్లో ఉత్సాహం నింపిన కేసీఆర్ స్పీచ్...

- స్వచ్ఛందంగా తరలివచ్చి సభను సక్సెస్ చేసిండ్లు
- సభ సక్సెస్ కు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని, ఏప్రిల్ 28 (క్రాంతిన్యూస్ ): తెలంగాణ సాధన కోసం ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నిర్వహించిన రజతోత్సవ సభలో మాజీ ముఖ్యమంత్రి టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ స్పీచ్ ప్రజల్లో ఉత్సాహం నింపిందని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. రజతోత్సవ సభకు ఎన్ని అడ్డంకులు పెట్టిన మంథని నియోజకవర్గం లోని కమాన్ పూర్, రామగిరి, ముత్తారం, మంథని, మల్హార్, కాటారం, మహాముత్తారం, మహదేవ్ పూర్, పలిమేల మండలాల నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆటో డ్రైవర్లు మరియు వివిధ వర్గాలకు చెందిన వారు స్వచ్ఛందంగా తరలివచ్చి సక్సెస్ చేసినందుకు ఆయన ధన్యవాదములు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలను కార్యకర్తలను అభిమానులను సభకు తీసుకువెళ్లి సభా సక్సెస్ కు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు రజతోత్సవ సభలో కేసీఆర్ మాట్లాడిన ప్రతి మాటను అర్థం చేసుకోవాలని ఆయన స్పూర్తితోనే ముందడుగు వేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగిన భీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివచ్చిన కార్మికులు కర్షకులు మేధావులు పార్టీ శ్రేణులు అన్ని వర్గాల ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## -మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్.

నర్సంపేట,28 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు



మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏ,వో గోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తూ ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. రైతులు తాముపండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడం వల్ల ప్రభుత్వం 500 ప్రోత్సాహకాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ చిట్టే రవి, జిల్లా కిషన్ సెల్ ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు నన్నే బోయిన రమేష్ యాదవ్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కోరే సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండలం మహిళా అధ్యక్షురాలు బండి పద్మ,

గ్రామపార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య,మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, జొన్నతుల మహేందర్ రెడ్డి, మండల నాయకులు బొంత శ్రీనివాస్, చెవ్వ వెంకన్న, ఈర్య నాయక్, ముదురు కోళ్ల సాంబయ్య, పాలకవర్గ సిబ్బంది శ్రీనివాస్, సలీం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇసిసి డే తమ్మడపల్లి (ఐ) ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్ లో ప్రీ స్కూల్ అన్యువల్ డే



జాఫర్ఘడ్ ,28 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): తమ్మడపల్లి (ఐ)గ్రామంలో ఎస్సీ కాలనీలోని అంగన్వాడి సెంటర్ ప్రీ స్కూల్ అన్యువల్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లులు ప్రీ స్కూల్ పిల్లలు హాజర్ అయ్యారు గత సంవత్సరంలో నేర్చుకున్న ప్రీ స్కూల్ విద్య కార్యక్రమాలను చేసి తల్లులకు చూపించడం జరిగింది. పోషణ పక్షం ముగింపు సందర్భంగా తల్లులకు పోషకాహారం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లులు పిల్లలు అంగన్వాడీ టీచర్లు బొందుగుల. ఎలిజబెత్,రడపాక రజిత,ఆయా రడపాక వెంకటలక్ష్మి లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రీజొనన్స్ కళాశాలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయి..

# కోట మా కోచింగ్ సెంటర్

## డాక్టర్ డి అంజిరెడ్డి రీజోనెన్స్, కోట చైర్మన్



కరీంనగర్,28 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): గత కొంతకాలంగా మా సంస్థలపై, వస్తున్న కథనాలు అవాస్తవం, రీజనెన్స్, కోట రెండు మా సంస్థలే, కార్పొరేట్ కు దీటుగా మన స్థానిక కరీంనగర్ విద్యార్థుల కోసం స్థాపించిన సంస్థ, రీజొనెన్స్ కళాశాలకి అన్ని రకాల తెలంగాణ ప్రభుత్వ అనుమతులు ఉన్నాయి, కోట మా అనుబంధ ఇన్స్టిట్యూట్, మా రీజొనన్స్ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న వారికి, కోట ఇన్స్టిట్యూట్లో ఐఐటి, మెయిన్స్, ఎంసెట్ నీట్ కోచింగ్ ఇస్తాము, కొందరి తల్లిదండ్రులు కళాశాల అడ్మిషన్స్ మాత్రమే తీసుకునేవారున్నారు, కొందరు విద్యార్థులు ఇంటర్మీడియట్ తో పాటు, మా కోట ఇన్స్టిట్యూషన్లో కోచింగ్ కూడా తీసుకుంటారు, రెండు మా సంస్థలే కాబట్టి, తరగతులు అక్కడ ఇక్కడ జరుగుతూ ఉంటాయి, ఈ విషయాన్ని భూతద్దంలో చూపిస్తూ, కొందరు అసూయపరు లు, మా సంస్థ పైన లేనిపోని నిందలు వేస్తున్నారు, మా సంస్థకి సంబంధం లేని వ్యక్తి సమాచారం తీసుకొని, మా శత్రువుల దగ్గర అసత్యపు ఆధారాలు తీసుకొని, మా సక్సెస్ ని ఎదుర్కొనలేక, పత్రికల ద్వారా విషం చిమ్ముతున్నారు , రీజొనేన్స్ కళాశాల మాదే, దీనికి అన్ని ప్రభుత్వ అనుమతులు ఉన్నాయి, కోట మా ఇన్స్టిట్యూట్, దీని ద్వారా విద్యార్థులకి కోచింగ్ ఇస్తాం, మీకేమైనా అనుమానాలు ఉంటే మా సంస్థకు రండి, అసత్యపు ప్రచారాలు నమ్మవద్దని, చైర్మన్ డాక్టర్ డి,అంజి రెడ్డి కోరుతున్నారు

# జనసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




పాల్వంచ, 28 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మృతిచెందిన వారికి ఆత్మ శాంతి కలగాలని ప్రార్థిస్తూ జనసేన పార్టీ తరఫున అలాగే పాల్వంచ మెగా ఫాన్స్ అధ్యక్షుడు ఖాసిం ఆధ్వర్యంలో పాల్వంచ అంబేద్కర్ సెంటర్ నందు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా ఖాసిం మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు జరగటం చాలా దురదృష్టకరం ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసిం . జనసేన టౌన్ ప్రెసిడెంట్ బ్రహ్మం మండల ప్రెసిడెంట్ దేవ. సోషల్ మీడియా భాషా . భాస్కర్ రామాచారి. భాషా బాలాజీ. సాయి తేజ . సతీష్ . తదితరులు పాల్గొన్నారు

# ముస్త్యాల రైతులను అరిగోశపెడుతున్న ఐకెపి సెంటర్...!




రామగుండం, 28 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులను అరిగోశ పెడుతున్నారని వాపోతున్నారు.ప్రస్తుతం అని ఐకెపి సెంటర్లో వడ్లు 41 కేజీలు జోకాగా ఇప్పుడు 43 కిలోలు ఇస్తేనే వడ్లు తీసుకుంటామని కడకండిగా చెప్తున్నారు. మీ వడ్లు మంచిగా లేవు నీ వడ్లల్లో తాలు శాతం ఎక్కువ ఉన్నందున మీ వడ్లు తీసుకో అని అంటున్నారు. దానికి రైతులు ఏ గ్రేడ్ కింద పోయే వడ్లను కామన్ కింద ఇచ్చినా కూడా పట్లు మాకు వద్దు అని అంటున్నారు. దీనికి కారణం మిల్లర్లకు బయటి జిల్లా నుంచి వడ్లు వస్తున్నాయని ధీమతో మేము ఎంత కటింగ్ పెట్టినా మీరు దానికి ఒప్పందమై ఇస్తేనే తీసుకుంటాం లేకపోతే మీ సెంటర్ నుంచి వడ్లు మాకు వద్దని అంటున్నారు. ఈ సమస్య ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు మరియు జిల్లా కలెక్టర్ రైతులకు న్యాయం చేయవలసిందిగాకోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రకు గూగుల్..

## ఎక్కడంటే..?

### సీఎం చంద్రబాబు బిగ్ గుడ్ న్యూస్..



ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. త్వరలో విశాఖకు గూగుల్ రాబోతోందని, నాలెడ్జ్ ఎకానమీకి చిరునామాగా ఏపీ మారబోతోందని చంద్రబాబు చెప్పారు.

విశాఖకు ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కూడా రాబోతోందని, దేశంలోనే ఎక్కువగా స్టీల్ ఉత్పత్తి వైజాగ్‌లోనే జరగబోతోందని ఆయన స్పష్టం చేశారు. విశాఖకు కొత్త ఎయిర్ పోర్ట్, మెట్రో వస్తున్నాయని%ొ% ఓవైపు అమరావతిలో చేసేవి చేస్తూనే, విశాఖనూ అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు.


ప్రస్తుతం ఎక్కడ చూసిన దునియాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పేరే ఎక్కువగా వినిపిస్తుంది. ఒకానొక సమయంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏ స్థాయిలో ప్రభావం చూపించిందో.. ప్రస్తుతం అదే స్థానాన్ని ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) తీసుకుంటోంది. ఈ మార్పును ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు గ్రహించారు. ఈ క్రమంలో ఏపీలో ఏఐ సాంకేతికతను రాష్ట్ర అభివృద్ధి కోసం వినియోగించే దిశగా సీఎం ముందుకు వెళ్తున్నారు. రాష్ట్ర రాజధాని నగరం అయిన అమరావతిని ఏఐ క్యాపిటల్ గా తీర్చిదిద్దే పనిలో చంద్రబాబు పడ్డారు. అలాగే డేటా ఎనలాటిక్స్ లాంటి ఆధునిక రంగాల్లో విశాఖను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలని పట్టుదలతో ఉన్నారు.

ఈ రోజు అమరావతిలోని వేలూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కొత్త భవనాలను ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. అమరావతితో పాటు వైజాగ్ నగరాన్ని కూడా ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేయాలని తమ ముందు ఉన్న లక్ష్యం అని సీఎం అన్నారు. ఈ క్రమంలోనే ప్రపంచంలో ఫేమస్ కంపెనీ అయిన గూగుల్ త్వరలో విశాఖలో అడుగు పెట్టబోతుందని క్లారిటీ ఇచ్చారు.

త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన కూడా రాబోతుందని చెప్పారు. నగరానికి గూగుల్ వచ్చేసరికి, విశాఖ డేటా ఎనలాటిక్స్ లో ప్రపంచానికి కేంద్ర బిందువుగా మారుతుందని చెప్పారు. ఏఐ ఆధారిత డేటా ఎనలాటిక్స్ విశాఖ నుంచి డెవలప్ చెందుతోందని సీఎం చంద్రబాబు నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఏనుగుల గుర్తింపునకు టాస్క్‌ఫోర్స్

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏనుగుల గుంపుల వల్ల పంటల ధ్వంసం, రైతులు దుర్మరణం చెందుతున్న ఘటనల నేపథ్యంలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారు. వరుస ఘటనలపై సోమవారం అటవీ అధికారులతో డిప్యూటీ సీఎం టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఇలాంటి ఘటనలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు చెప్పారు. ఏనుగుల వల్ల ప్రజలకు, ప్రజల వల్ల ఏనుగులకు హాని జరక్కుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏనుగుల రాకపోకలను ట్రాక్ చేయడానికి అధునాత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని సూచించారు. పవన్ ఆదేశాలతో తిరుపతి డీఎఫ్‌వో వివేక్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారు. చిత్తూరు డీఎఫవో భరణితోపాటు ఫ్లయింగ్ స్క్వాడ్‌కు చెందిన పీలేరు, తిరుపతి డీఎఫ్‌వోలు, బాకరాపేట, పనపక్కం, చిత్తూరు ఈస్ట్, వెస్ట్ పరిధిలోని ఆర్ఎఫవోల టీమ్‌లు, పది మంది ఎలిఫెంట్ ట్రాకర్స్‌ను టాస్క్‌ఫోర్స్‌లో నియమించారు.



# చిక్కుల్లో సజ్జల ఫ్యామిలీ..

### రేపో మాపో చర్యలకు అంతా రెడీ!



ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీకి కష్టాలు రెట్టింపు అయ్యాయి. గతంలో చేసిన పాపాలకు ఒకొక్కరుగా బుక్కవుతున్నారు. వైసీపీ పాలనలో చేసిన కబ్జాలు ఒకొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా అటవీ భూముల ఆక్రమణలో సజ్జల ఫ్యామిలీ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. గడిచిన ఐదేళ్లు దాదాపు 63 ఎకరాల అటవీ భూమిని సజ్జల కుటుంబీకులు ఆక్రమించారని అటవీ, రెవెన్యూ శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్టు సమాచారం. దీంతో రేపో మాపో వారిపై కొరడా ఝులిపించనున్నట్లు సచివాలయం వర్గాలు చెబుతున్నాయి.

## లోగుట్టు బయటకు

వైసీపీలో చాలామంది నేతలు సజ్జల ఫ్యామిలీ చాలా నిజాయితీ ఉంటుందని చెబుతున్నారు. పైకి మాటలు ఒకలా.. లోపల మరోలా ఉన్నట్లు తెలుస్తోంది. వైసీపీ హయాంలో సులువుగా భూములు కొట్టేశారు సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు. దాదాపు 64 ఎకరాల అటవీ భూమి సజ్జల ఫ్యామిలీ ఆక్రమణలో ఉన్నట్లు తేల్చారు.

ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ రెండు నెలలపాటు సర్వే చేపట్టింది. ఇందులో అనేక అంశాలను వెలుగులోకి వచ్చాయి. సర్వే పూర్తి కావడంతో ప్రభుత్వానికి ఆ జిల్లా కలెక్టర్ నివేదిక అందజేసినట్టు తెలుస్తోంది. దీనిపై ప్రభుత్వం కేబినెట్‌లో నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉందని చెబుతున్నారు

ఇంతకీ సజ్జల ఫ్యామిలీ కబ్జా చేసిన ఆ భూములు ఎక్కడ? ఇంకాస్త లోతుల్లోకి వెళ్తే.. కడప జిల్లా సీకే దిన్నె మండలం అటవీ భూముల కబ్జాకు వేదికైంది. సజ్జల ఫ్యామిలీకి చెందిన ఎస్టేట్‌లో అటవీ భూములు ఆక్రమించినట్టు అధికారులు గుర్తించారు. కేవలం ప్రభుత్వ భూములు కాకుండా ప్రైవేటు, డీకేటీ పట్టా భూములను కబ్జా చేసినట్లు ప్రభుత్వానికి బాధితులు ఫిర్యాదు చేశారు.

సజ్జల ఫ్యామిలీకి చెందిన ముగ్గురు వ్యక్తుల పేర్ల మీద దాదాపు 146 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ జరిగింది. ఈ ప్రాంతంలో దాదాపు 11 వేల ఎకరాల అటవీ భూమి ఉంది. అందులో 64 ఎకరాలు కబ్జా చేసినట్టు తేల్చారు. గతంలో కడప ఫారెస్టు అధికారిగా పని చేసిన వ్యక్తిపై ఒత్తిడి తెచ్చి రాయించుకున్నట్లు అధికారుల మాట. ఇటీవల రెవెన్యూ అధికారులు సజ్జల ఎస్టేట్‌లో ఎంట్రీ ఇచ్చారు. దాదాపు 55 ఎకరాల అటవీ భూమి ఉందని గుర్తించారు.

## బయటకు వచ్చిన కబ్జాల బాగోతం

ఈ యవ్వారంపై సజ్జల ఫ్యామిలీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రెవెన్యూ, అటవీశాఖ, ల్యాండ్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో కలిసి ఓ కమిటీని వేసింది ప్రభుత్వం. ఈ కమిటీ రెండు నెలల పాటు అన్నికోణాల్లో సర్వే చేసింది.

సరిహద్దు రాళ్లను గుర్తించి, సజ్జల ఎస్టేట్ భూములకు కంచె ఏర్పాటు చేశారు. ఆ కమిటీ సర్వే పూర్తి చేసి కలెక్టర్‌కు నివేదిక అందజేశారు. గతంలో కబ్జాకు గురైంది 55 ఎకరాలు కాగా, ఇప్పుడు మరో 64 ఎకరాలు ఆక్రమణకు గురైందని నివేదిక ఇచ్చేశారు. ఈ నివేదికపై కూటమి సర్కార్ రేపో మాపో చర్యలు చేపట్టనుంది. మొత్తానికి సజ్జల కబ్జా గుట్టు రట్టయ్యింది.

# కేసన శంకర్రావు అరెస్టును ఖండించిన నెల్లూరు జిల్లా బీసీ మహిళలు...



విజయవాడలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు ముందస్తు అనుమతితో నిర్వహించనున్న సభను పోలీసులు అడ్డుకోవడం సరైన చర్య కాదని, బీసీల అభ్యున్నతికి సమగ్ర కుల జన గణన చేపట్టాలని, మహిళలకు కోటాపై చేస్తున్నటువంటి కార్యక్రమాన్ని అడ్డుకోవడం దుర్మార్గమని అన్నారు ఆయన అరెస్టును ఖండించిన నెల్లూరు జిల్లా బీసీ మహిళా సంఘం నేతలు జిల్లా అధ్యక్షులు పలమాల శ్రీహరి రావు, స్టేట్ జనరల్ సెక్రెటరీ ముంగర శైలజ, కిరణ్, నర్మదా భాయ్, జగదీశ్వరి, హారతి, రాము గౌడ్, తరుణ్ సింగ్, మహిళా సంఘం నేతలు పాల్గొన్నారు

# బీజేపీ రాజ్యసభ అభ్యర్థిగా పాకా సత్యనారాయణ

వైసీపీతో పాటు రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయి రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన సీటు బీజేపీ ఖాతాలో చేరనుంది. ఎన్డీయే కూటమి తరఫున బీజేపీ రాజ్యసభ అభ్యర్థిగా పాకా వెంకట సత్యనారాయణ (64)ను ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. సోమవారం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జి అరుణ్ సింగ్ ఈ మేరకు ప్రకటనలో వెల్లడించారు. ఈ సీటుకు పలువురు పోటీ పడగా బీజేపీ అధిష్ఠానం మాత్రం పార్టీలో నమ్మకస్తుడిగా పేరున్న పాకా సత్యనారాయణకు పట్టం కట్టింది. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన సత్యనారాయణ ప్రస్తుతం రాష్ట్ర బీజేపీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్‌గా ఉన్నారు. బీసీ(గౌడ్) వర్గానికి చెందిన ఆయన దాదాపు 45 ఏళ్లుగా బీజేపీ జెండా మోస్తున్నారు. చదువుకునే రోజుల్లో భీమవరంలోని డీఎన్ఆర్ కాలేజీలో ఏబీవీపీలో చురుగ్గా పనిచేస్తూనే, ఆర్ఎస్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొనేవారు. ఆ తర్వాత 1980లో బీజేపీలో చేరారు. భీమవరం పట్టణ పార్టీ అధ్యక్ష పదవితో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయిలో పలు హోదాల్లో పనిచేశారు. తొలి నుంచి పార్టీ పట్ల విధేయతతో ఉంటూ వస్తున్నారు. ప్రతి ఎన్నికలోనూ పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రణాళికలు వేస్తూ సేవలందించారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పేరున్న సత్యనారాయణను 2021 నుంచి రాష్ట్ర బీజేపీ క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్‌గా కొనసాగిస్తోంది. గత నెలలో రాష్ట్రంలో భర్తీ అయిన ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమి నుంచి అనూహ్యంగా బీజేపీకి ఒకటి దక్కింది.

# గెలుపు కూటమిదే..

## గుంటూరు మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర



గుంటూరు మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర ఎన్నికయ్యారు. కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగిన కోవెలమూడి రవీంద్ర విజయం సాధించారు. టీడీపీ అభ్యర్థి రవీంద్రకి 34 ఓట్లు లభించగా.. వైసీపీ అభ్యర్థి వెంకట రెడ్డికి 27 ఓట్లు వచ్చాయి. దీంతో కూటమినే గెలుపు వరించింది. కార్పొరేటర్లతో పాటు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, ఎమ్మెల్యే లు రామాంజనేయలు, నసీర్, గల్లా మాదవి తమ ఓటు హక్కును ఉపయోగించుకున్నారు.

నాలుగు దశాబ్దాల తరువాత గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ మీద ఎట్టకేలకు టీడీపీ జెండా ఎగిరింది. దాంతో సుదీర్ఘకాలం తర్వా టీడీపీ కల నెరవేరినట్లైంది. కార్పొరేషన్ పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ముందు నుంచి పట్టుకున్న టీడీపీకి ఇంతకాలం మేయర్ పీఠం మాత్రం అందని ద్రాక్షగానే మారింది. ఆ క్రమంలో నెల రోజులుగా మేయర్ సీటుపై కొనసాగుతున్న పొలిటికల్ హీట్ అవిశ్వాసంలో కూటమి పార్టీ గెలుపుతో ముగిసినట్లైంది.

మరోవైపు గ్రేటర్ వైజాగ్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలో పీలా శ్రీనివాస్ ఎన్నికయ్యారు.. జీవీఎంసీ పరిధిలోని 97 మంది కార్పొరేటర్లతో పాటు ఎక్స్‌అఫీషియో సభ్యుల హోదాలో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఒక రాజ్యసభ సభ్యుడు, ముగ్గురు ఎమ్మెల్సీలు ఓటింగ్‌లో పాల్గొననున్నారు. జీవీఎంసీ మేయర్‌గా 96వ వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు పేరు ఖరారయింది. టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ శ్రీనివాసరావుకు బీఫాం అందజేశారు.

ఈనెల 19న వైసీపీ మేయర్ గొలగాని వెంకట కుమారిని అవిశ్వాస తీర్మానం పెట్టి పదవి నుంచి తొలగించారు కూటమి కార్పొరేటర్లు. మేయర్ ఎన్నికకు వైసిపికి సంబంధం లేకపోవడంతో కొంతమంది వైసిపి కార్పొరేటర్లు హాజరవుతారని తెలుస్తోంది. మరోవైపు జీవీఎంసీ కౌన్సిల్ హాల్‌లో విశాఖ మేయర్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్.

శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం లాంఛనమేనని కూటమి నేతలు చెబుతున్నారు. ఉదయం 11 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభమవుతుంది. జీవీఎంసీలో కూటమికి 63 మంది కార్పొరేటర్లతో పాటు 11 మంది ఎక్స్ అఫీషియోసభ్యుల బలం ఉంది. మేయర్ ఎన్నికకు జీవీఎంసీ మొత్తం సభ్యుల్లో సగం మంది మద్దతు ఉంటే సరిపోతుంది ఈ నేపథ్యంలో పీలా శ్రీనివాసరావు ఎన్నిక లాంఛనమే అని చెప్పాలి.

# మహిళా సంఘాల సమైక్య మీటింగ్



తాళ్లూరు, 28 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): తాళ్లూరులో ఈరోజు స్థానిక వెలుగు కార్యాలయము నందు మండల మహిళా సమాఖ్య మీటింగ్ జరిగింది ఈ మీటింగులో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎం సుజాత అధ్యక్షత వహించడం జరిగింది ప్రతి గ్రామ సంఘం తీసుకున్న అప్పులను సక్రమముగా చెల్లించినట్లయితే వారికి మరల ఎక్కువ మొత్తంలో లోన్ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని చెప్పడం జరిగింది. ఏపీ ఏం మాట్లాడితే ప్రభుత్వ పథకాల అయినటువంటి పీఎం ఎఫ్ఎంఈ, పి ఎం ఈ జి పి, షెడ్ నెట్, కోరమీను మొదలగు పథకాలను గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సుచేంద్ర అకౌంటెంట్ కుమారి మరియు వివో ఓబి మెంబర్స్ పాల్గొనడం జరిగింది.



# శ్రీజ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**ప్రజల దాహార్తి తీర్చటానికే చలివేంద్రాల ఏర్పాటు**
**శ్రీజ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొల్లా నాగరాజు**




మంచిర్యాల, 28 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఎదురుగా శ్రీజ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొల్లా నాగరాజు మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత చాలా ఎక్కువగా ఉండటం వలన ప్రజల యొక్క దాహాన్ని తీర్చటానికే చలి వేంద్రాలను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. మంచిర్యాల జిల్లాతో పాటు కొమురం భీమ్ అసిఫాబాద్ నుండి కూడా రోగులు వందల సంఖ్యలో మంచిర్యాల ఏరియా హాస్పిటల్ కి వస్తుంటారు.వారికి సౌకర్యంగా చలి వేంద్రం ఏర్పాటు చేయటం జరిగింది అని అన్నారు.అంతే కాకుండా ట్రస్ట్ ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటం, ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయటం లాంటి ఎన్నో సేవ కార్యక్రమలు చేస్తున్నామని తెలిపారు.

# మై ఆటో ఈస్ సేఫ్ పైన అవగాహన కార్యక్రమం

బేల, 28 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): బేల మండల కేంద్రంలోని స్థానిక వారసంతలో జైనథ్ సర్కిల్ సీఐ డి.సాయినాథ్ మండల ఎస్ఐ దివ్యభారతితో కలిసి ఆటో యూనియన్ లకు మై ఆటో ఈస్ సేఫ్ పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.



మై ఆటో ఈస్ సేఫ్ అనేది ప్రయాణికుల భద్రత కోసం ఒక పోలీసు కార్యక్రమం. ఈ కార్యక్రమంలో భాగంగా, ఆటోలకు QR కోడ్ ద్వారా అనుసంధానిస్తారు, తద్వారా ప్రయాణికులు ఆటోల గురించి సమాచారం పొందవచ్చు మరియు అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు.

ఈ సందర్భంగా సీఐ సాయినాథ్ మీడియా తో మాట్లాడుతు సురక్షితమైన ప్రయాణం భద్రత కోసమే 'మై ఆటో ఈజ్? సేఫ్'కార్యక్రమం అని అన్నారు. ఇందులో భాగంగా 50 ఆటోలకు ఈ రోజు క్యూ ఆర్ కోడ్ తో అనుసంధానం చేస్తున్నామన్నారు.



ఆటోలో ప్రయాణించే వారికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా పూర్తి వివరాలు తెలుస్తాయని, దాంతో తాము సురక్షితంగా ప్రయాణం చేస్తున్నామని ధీమా కలుగుతుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మండలంలో ప్రతి ఆటోకు ఈ క్యూఆర్ కోడ్ అనుసంధానం నిర్వహిస్తామని తెలిపారు. ఆటోలో ప్రయాణం చేసేటప్పుడు డ్రైవర్ అసభ్యకరంగా ప్రవర్తించినా, దురుసుగా మాట్లాడినా క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఎమర్జెన్సీ కాల్ చేయడమే కాక డ్రైవర్ పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు.

ఆటో డ్రైవర్లు అందరు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు.

# గాయని మద్ది పద్మకు వెలుగు కళా, సేవారత్న పురస్కారం



గోదావరిఖని,28 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): వెలుగు సామాజిక స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల పండుగను పురస్కరించుకొని గోదావరిఖని పట్టణంలో మార్కండేయ కాలనీ ఆదిత్య రెసిడెన్సీలో ఆదివారం సాయంత్రం 8గం.లకు నిర్వహించిన అవార్డు బహుకరణలో భాగంగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ గారు గాయని మద్ది పద్మకు ఆమె కళలను (పాటలను) ప్రోత్సహిస్తూ, కళా రత్న మరియు సమాజంలో నిరుపేదలకు సహాయం చేస్తునందుకు గాను సేవారత్న అవార్డులను పరిగణలోకి తీసుకొని, జాతీయ స్థాయి కళా, సేవారత్న అవార్డును అతిరథమహారధుల చేతుల మీదుగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో సింగర్ మధుప్రియ గారి తల్లి పెద్దింటి సుజాత గారు, గాయకుడు తెల్లం మురళి మధు గారు మరియు వెలుగు సామాజిక స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు సురభి శ్రీధర్ మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కళా, సేవా రత్న అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, నా ప్రతిభను గుర్తించి కళా, సేవా రత్న అవార్డు బహుకరించి, నన్ను ప్రోత్సహించిన వెలుగు సామాజిక స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు సురభి శ్రీధర్ మరియు వారి సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని మద్ది పద్మ గారు అన్నారు.

# చదువుకోడానికి 40 వేలు ఆర్థిక సాయం చేసిన... హాప్ ఆఫ్ అంగర్ సంస్థ

ఆల్విన్ కాలనీ, 28 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ బ్లాక్ నెంబర్ 92 లో చిరు ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్న కరుణాకర్ కుమార్తె ఉషారాణి కి మల్లారెడ్డి కాలేజ్ లో ఎం.బి.ఎ సీట్ వచ్చింది కానీ తల్లితండ్రులు కాలేజ్ బస్ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్నారని స్థానిక నాయకులు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కార్పొరేటర్ హెూప్ ఆఫ్ హాంగర్ సంస్థ వారికి సమస్యను వివరించి తగిన సాయం చేయాలని కోరగా, హెూప్ ఆఫ్ హాంగర్ సంస్థ వారు విద్యార్థినికి కాలేజ్ బస్ ఫిజు నిమిత్తం నలభై వేల రూపాయల చెక్ ను వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థినికి ఆరెకపూడి గాంధీ అందజేశారు


ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పేద విద్యార్థిని చదువుకు ఇబ్బంది రాకుండా ఆర్థిక సహాయం చేసిన హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. హెూప్ ఆ హాంగర్ సంస్థ వారు గతంలో కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం తమ దృష్టికి వచ్చిందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని కోరుకుంటున్నాను అని గాంధీ గారు అన్నారు.



మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండలనే ఉదేశ్యం తో వారి కుమార్తె చదువుకు ఎటువంటి ఆటంకం కల్గకూడదనే ఉద్దేశ్యంతో హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వారు చెల్లించడం జరిగినది అని వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ ఆ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ వారి జీవితాలలో వెలుగులు నింపడానికి నా వంతు సహాయ సహకారాలను అందిస్తున్నాను అని ఆయన తెలియజేశారు పై చదువలకు ఆటంకం కల్గకుండా , మంచి గా చదువుకొని మంచి పేరు ప్రఖ్యాతులు సంపాందించుకోవాలి అని , ఉన్నత శిఖరాలు అందుకోవాలని, మంచి భవిష్యత్తు ను ఏర్పరచుకొని ఉన్నత లో స్థిరపడలని ఎమ్మెల్యే గాంధీ విద్యార్థి ఉషారాణి ని ఆశీర్వదించారు.ఎప్పుడు ఏ సహాయం కావల్సిన తన వంతు కృషి చేస్తానని విద్యార్థికి చెప్పారు దీనికి విద్యార్థి మరియు కుటుంబ సభ్యులు స్పందిస్తూ కళాశాల బస్సు ఫీజు కొరకు ఆర్థిక సహాయాన్ని అందించిన హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వారికి, ఎమ్మెల్యే కు, కార్పొరేటర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్ట్ లకు ప్రత్యేకంగా రుణాలు కేటాయించాలి

**తీగల శ్రీనివాస్ రావు జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ (ఏడిజెఎఫ్)**



క్రాంతి న్యూస్

మంచిర్యాల,28 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎలాంటి జీత భత్యాలు లేకుండా నిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిస్వార్థంగా సేవ చేస్తున్న జర్నలిస్ట్ లకు ప్రత్యేకంగా రుణాలను కేటాయించాలని అల్ డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ రావు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే గొప్ప ఉద్దేశం తో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ఉన్నత చదువులు చదివి జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగుతున్న వారికి ప్రత్యేక అవకాశం కల్పించినట్లైతే వారిని ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సాహించినట్టు అవుతుందని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా జర్నలిస్ట్ జీవితాలు మారలేదన్నారు. ఈ ప్రజా ప్రభుత్వం లో రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్టుల కు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఆల్విన్ కాలనీ డివిజన్ లో పర్యటించిన ఎమ్మెల్యే గాంధీ

క్రాంతి న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా, శిల్ప బృందావన్, మహంకాళి నగర్, ఛత్రపతి శివాజీ నగర్ కాలనీలలో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పాదయాత్ర చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియజేశారు కాలనీ లో వరద నీటి కాల్వ ,డ్రైనేజి వ్యవస్థ ను మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చాలని, గాంధీ దృష్టికి తీసుకొచ్చారు.



ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ఈ రోజు కాలనీ లో పాదయాత్ర చేయడం జరిగింది అని వరద నీటి కాల్వ ఔట్ లెట్ లో పెరుకపోయిన చెత్త చెదారం తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, ఓపెన్ నాలలో వరద నీటి కాల్వ లో పూడికతీత పనులు త్వరితగతిన చేపట్టి రాబోయే వర్షాకాలం లోపు పనులు పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు వరద ముంపు కు గురికాకుండా ఇప్పటినుంచే తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని, వరద నీటి కాల్వ లో మురుగు నీరు కలవకుండా ప్రత్యేకంగా మురుగు నీటి వ్యవస్థను ఏర్పాటు చేసి అవసరమున్న చోట %ఖ+ఐ% పైప్ లైన్ నిర్మాణము చేపట్టాలని అధికారులను ఆదేశించారు

అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను త్వరలనే పూర్తిచేస్తామని సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని,
పొంగుతున్న మ్యాన్ హెూల్ లను పునరుద్ధరస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

## లో బీపీ ఉందా..? అందుకు కారణాలు ఏమిటి, దాని లక్షణాలు, ఏ ఆహారం తినాలో తెలుసుకోండి..!

హెల్త్ న్యూస్,28 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): ప్రస్తుతం చాలా మందికి హైబీపీ వస్తున్న విషయం విదితమే. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే కొందరు లో బీపీతో కూడా బాధ పడుతుంటారు. లో బీపీ సమస్య ఉంటే కొందరిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరికి మాత్రం పలు లక్షణాలు కనిపిస్తుంటాయి. లో బీపీ సమస్య వచ్చేందుకు కూడా కొన్ని కారణాలు ఉంటాయి. అయితే లక్షణాలు లేకుండా లోబీపీ ఉంటే పెద్దగా ఆందోళన చెందాల్సిన పనిలేదని, కానీ లక్షణాలతో లో బీపీ ఉంటే మాత్రం కచ్చితంగా జాగ్రత్తలను పాటించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.




డీహైడ్రేషన్ బారిన పడిన వారిలో సహజంగానే లో బీపీ వస్తుంటుంది. శరీరంలోని ద్రవాలు వేడి లేదా పలు ఇతర కారణాల వల్ల త్వరగా ఖర్చవుతాయి. దీంతో ఎలక్ట్రోలైట్స్ అసమతుల్యత ఏర్పడుతుంది. ఫలితంగా డీ హైడ్రేషన్ బారిన పడతారు. ఇలాంటి సమయాల్లో లో బీపీ వస్తే మాత్రం చాలా ప్రమాదమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

కారణాలు ఇవే..

కొందరు రోజంతా ఎలాంటి పనిచేయకుండా బద్దకంగా ఉంటారు. లేదా నిరంతరం కంప్యూటర్ ఎదుట కూర్చుని పనిచేస్తూ ఎలాంటి వ్యాయామం కూడా చేయరు. అలాగే నిద్ర కూడా ఎక్కువగా పోతుంటారు. అతిగా నిద్రిస్తుంటారు. దీంతో శరీర హృదయ సంబంధ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. రక్త సరఫరా సరిగ్గా ఉండదు. ఇది లో బీపీకి దారి తీస్తుంది. గర్భంతో ఉన్న మహిళలు కూడా కొన్ని సార్లు లోబీపీ బారిన పడే అవకాశాలు ఉంటాయి. గర్భంతో ఉన్న సమయంలో మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత కొన్ని సార్లు ఏర్పడుతుంది. దీంతో రక్త నాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల బీపీ తగ్గుతుంది. అయితే ఎలాంటి లక్షణాలు లేకుండా లో బీపీ ఉంటే కంగారు పడాల్సిన పనిలేదు. కానీ ఏవైనా లక్షణాలు ఉంటే మాత్రం కచ్చితంగా డాక్టర్‌ను కలవాల్సి ఉంటుంది.

లక్షణాలు..

వయస్సు మీద పడడం, గుండె సంబంధిత సమస్యలు ఉండడం, గుండె సాధారణం కన్నా తక్కువ వేగంగా కొట్టుకోవడం, హార్ట్ ఫెయిల్యూర్ అవడం, థైరాయిడ్ సమస్యలు, షుగర్ లెవల్స్ పడిపోవడం, పోషకాహార లోపం వంటి కారణాల వల్ల కూడా లోబీపీ వస్తుంది. లోబీపీ వచ్చినప్పుడు కొందరిలో లక్షణాలు కనిపించవు. కానీ కొందరిలో లక్షణాలు కనిపిస్తాయి. లో బీపీ ఉన్నవారిలో తల తిరిగినట్లు అనిపిస్తుంది. కొందరికి స్పృహ కోల్పోతున్నట్లు అవుతుంది. కంటి చూపు మసకగా మారుతుంది. తీవ్రమైన అలసట, నీరసం వస్తాయి. వికారంగా ఉంటుంది. చేసే పనిమీద ధ్యాస పెట్టడం కష్టంగా మారుతుంది. ఆందోళన, కంగారు ఉంటాయి. శరీరం చల్లగా మారుతుంది. పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుంది. ఈ లక్షణాలు తరచూ కనిపిస్తూ బీపీ తక్కువగా ఉంటే మాత్రం కచ్చితంగా చికిత్సను తీసుకోవాల్సి ఉంటుంది.

తీసుకోవాల్సిన ఆహారం..

లో బీపీ ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడాలి. అలాగే పలు రకాల ఆహారాలను తరచూ తీసుకోవడం వల్ల కూడా ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. హైబీపీ మాదిరిగా లోబీపీ మరీ అత్యంత ప్రమాదకరం ఏమీ కాకపోయినా లక్షణాలు తరచూ కనిపిస్తుంటే మాత్రం అశ్రద్ధ చేయకూడదు. ఇక లో బీపీ ఉన్నవారు సోడియం ఉండే ఆహారాలను తీసుకోవాలి. ముఖ్యంగా కాస్త ఉప్పు వేసి వేయించిన పల్లీలు, బాదంపప్పు, వాల్ నట్స్, జీడిపప్పు వంటివి తినాలి. అలాగే ఊరగాయలను ఆహారంలో భాగం చేసుకోవాలి. సముద్రపు ఉప్పు లేదా హిమాలయన్ సాల్ట్‌ను ఉపయోగించాలి. నీళ్లను ఎక్కువగా తాగుతుండాలి. ఎలక్ట్రోలైట్స్ అధికంగా ఉండే కొబ్బరి నీళ్లను సేవించాలి. పండ్ల రసాలను తాగుతున్నా ఫలితం ఉంటుంది. మోతాదులో టీ, కాఫీలను తాగవచ్చు. డార్క్ చాకొలెట్‌లను తింటే వాటిల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్ బీపీని కంట్రోల్ చేస్తాయి. ఇలా లో బీపీ ఉన్నవారు పలు జాగ్రత్తలను పాటిస్తే ఈ సమస్య నుంచి సురక్షితంగా ఉండవచ్చు.

## టమోటాలను తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి?

హెల్త్ న్యూస్,28 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): టమోటాలు. నాటు టమోటాలు, హైబ్రిడ్ టమోటాలు వున్నాయి. ఐతే నాటు టమోటాలు తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.జీర్ణ ప్రక్రియను వేగవంతం చేయడంలో టమోటాలు దోహదం చేస్తాయి.టమాటాలు రక్తహీనత, అలసటను దూరం చేయడానికి కూడా మంచివి.రోజూ టమోటాలు తినడం వల్ల పెద్దప్రేగు క్యాన్సర్‌ను నివారించవచ్చు.టమోటాలు వృద్ధాప్యాన్ని కొంతవరకు నివారించడంలో కూడా సహాయపడతాయి.గర్భిణీ స్త్రీలు రోజూ టమోటా రసం తాగడం మంచిది.రోజుకు ఒక టమోటా తినడం వల్ల మలబద్ధకాన్ని నివారించవచ్చు



## పుచ్చకాయ, అరటిపండు కలిపి తింటే మీకే నష్టం

హెల్త్ న్యూస్,28 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. మనం తినే ఆహారం నేరుగా మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఏది తిన్నా, ఏ సమయంలో తిన్నా అది ఆరోగ్యంపైనే ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అందుకే సరైన సమయంలో.. సరైన ఆహారం తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. సాధారణంగా ఉదయం పూట భారీగా బ్రేక్ ఫాస్ట్, రాత్రి సమయాల్లో తేలికపాటి భోజనం చేయాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. అయితే, చాలా మంది ఎలా పడితే అలా తింటున్నారు. దీంతో లేని పోని రోగాలను కొని తెచ్చుకుంటున్నారు.

ఇక, చాలా మంది ఆరోగ్యానికి మంచిదని పండ్లు తింటారు. పండ్లలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. అందుకే పండ్లను సలాడ్, జ్యూస్ రూపంలో తీసుకుంటారు. నిజమే పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే, కొన్ని పండ్లు కలిపి తినకూడదంటున్నారు ఆయుర్వేద నిపుణులు. అలాంటి కాంబినేషన్‌లో పుచ్చకాయ - అరటి పండు. ఈ రెండు కలిపి తినడం వల్ల ఆరోగ్యానికి ముప్పు కలుగుతుందని హెచ్చరిస్తున్నారు. అసలు ఈ రెండు కలిపి తినకూడదో తెలుసుకుందాం.

పుచ్చకాయతో ఆరోగ్య ప్రయోజనాలు

వేసవిలో విరివిగా దొరికే పుచ్చకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. పుచ్చకాయలో దాదాపు 90 శాతం నీటితో నిండి ఉంటుంది. ఇది వేసవిలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. ఇప్పటికే మార్కెట్లో పుచ్చకాయలు విరివిగా లభిస్తున్నాయి.. పుచ్చకాయలో విటమిన్ ఏ , బి కాంప్లెక్స్, సి , ప్రయోజనాలు పొందుతాయి. అరటిపండు అనేది పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ బి 6, ఫాస్ఫరస్ వంటి విటమిన్లు, ఖనిజాల గని. జీర్ణశక్తిని బలోపేతం చేయడం, బరువు తగ్గడం, బరువు పెరగడం, బలమైన ఎముకలు, శక్తి స్థాయిలను పెంచడం, గుండెను ఆరోగ్యంగా ఉంచడం, రక్తంలో చక్కెరను నియంత్రించడం వంటి అనేక ప్రయోజనాలను అరటిపండు అందిస్తుంది.

పుచ్చకాయ, అరటిపండు ఎందుకు కలిపి తినకూడదు?

పుచ్చకాయ, అరటిపండు కలిపి తినే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఈ రెండింటిని ఎట్టి పరిస్థితుల్లో కలిపి తినకూడదు. జ్యూస్ చేసుకుని తాగకూడదు. ఎందుకంటే పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అరటి పండులో డైటరీ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఈ రెండింటిని కలిపి తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ నిదానిస్తుంది. దీంతో కడుపులో అసౌకర్యంగా ఉంటుంది. గ్యాస్, ఎసిడిటీ, కడుపు నొప్పి, అజీర్తి వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అయితే, వీటిని వేర్వేరుగా తింటే మాత్రం ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

జామ, అరటిపండు విషయంలో కూడా జాగ్రత్త

జామపండులో ఎన్నో పోషకాలు ఉన్నాయి. చలికాలంలో జామపండు తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. జామపండులో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. దీంతో.. ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. రోగాలు రాకుండా అడ్డుకుంటుంది. ఇందులో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో.. మలబద్ధక సమస్యతో బాధపడేవారికి జామపండు అద్భుతంగా పనిచేస్తుంది. కానీ, జామను అరటి పండుతో కలిపి తినకూడదు.





పొటాషియం మీ చర్మానికి పోషణ అందిస్తాయి. వీటితో పాటు.. పుచ్చకాయలోని లైకోపీన్, బీటా - కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఎండాకాలంలో డీహైడ్రేట్ అవ్వకుండా పుచ్చకాయ కాపాడుతుంది.


అరటిపండుతో ప్రయోజనాలు

అరటి పండులో పోషకాలు మెండుగా ఉంటాయి. ఇందులో ఎక్కువగా పొటాషియం ఉంటుంది. ఇది అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. అలాగే అరటిలో సహజ చక్కెర అధికంగా ఉంటుంది. రోజు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. అరటి పండు ఎనర్జీ బూస్టర్‌లా పనిచేస్తుంది. అంతేకాకుండా వ్యాయామాలు, జిమ్ చేసేవారు అరటిపండును తినడం వల్ల అనేక ఆరోగ్య ఎందుకంటే ఈ రెండింటిలో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో.. ఈ రెండూ పండ్లు జీర్ణమవ్వడం కష్టంగా ఉంటుంది. దీంతో.. జీర్ణక్రియ మందగిస్తుంది. కడుపు నొప్పి, మలబద్ధకం సమస్యలు తీవ్రమయ్యే ప్రమాదముంది. అందుకే ఈ రెండింటిని కలిపి తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు.

ఈ పండ్లు కూడా కలిపి తినకూడదు

- మామిడి, పైనాపిల్
- క్యారెట్, నారింజ
- నేరేడు, దానిమ్మ

పైన చెప్పిన పండ్లను కలిపి తినడం వల్ల కడుపులో గందరగోళం ఏర్పడుతుంది. అంతేకాకుండా కిడ్నీలపై చెడు ప్రభావం చూపే అవకాశం ఉంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే ఈ పండ్లను కలిపి



క్రాంతి
మంగళవారం 29 ఏప్రిల్ 2025

# క్రీడలు

epaper.krtvnews.com



## పంత్ ఫ్లాప్ షో.. లక్నోను

# కలవరపెడుతున్న కెప్టెన్ ఫామ్..!

స్పోర్ట్స్ న్యూస్,28 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):ఒంటిచేత్తో మ్యాచ్‌లు గెలిపించగల వీరుడు



రిషభ్ పంత్ . విదేశీ గడ్డపై భారత జట్టు చిరస్మరణీయ విజయాల్లో ఈ చిచ్చరపిడుగు కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్ లోనూ దూకుడైన బ్యాటింగ్‌తో అభిమానులను అలరించాడీ లెఫ్ట్ హ్యాండర్. కానీ, అదంతా గతం అని చెప్పాల్సిన రోజులు వచ్చాయి. అవును.. 18వ సీజన్‌లో పంత్ తీవ్రంగా నిరాశపరుస్తున్నాడు. కెప్టెన్‌గా ఫర్వాలేదనిపిస్తున్నా.. బ్యాటింగ్‌లో మాత్రం దారుణంగా విఫలమవుతున్నాడు.

విధ్వంసక ఇన్నింగ్స్‌లకు కేరాఫ్ అయిన పంత్ 10 మ్యాచుల్లో 110 రన్స్ కొట్టాడంతే. దాంతో, అతడి ఫామ్ ప్రభావం లక్నో సూపర్ జెయింట్స్‌ను కలవరపెడుతోంది. ఈ డాషింగ్ బ్యాటర్ వైఫల్యం లక్నో ప్లే ఆఫ్స్ అవకాశాల్ని సంక్లిష్టం చేస్తోంది.

మృత్యుంజయుడిలా

మూడేళ్ల క్రితం కారు యాక్సిడెంట్‌లో తీవ్రంగా గాయపడిన పంత్ మృత్యుంజయుడిలా ప్రాణాలతో బయటపడ్డాడు. ఏడాది విరామం తర్వాత ఐపీఎల్‌లో ఎంట్రీ ఇచ్చిన అతడు ఢిల్లీ క్యాపిటల్స్ సారథిగా, మిడిలార్డర్ బ్యాటర్‌గా చెలరేగి ఆడాడు. దాంతో, ఈ లెఫ్ట్ హ్యాండర్ తమ జట్టు రాత మారుస్తాడని సంజీవ్ గోయెంకా టీమ్ భావించింది.

అందుకే.. వేలలో పోటీ పడి మరీ రూ.27 కోట్లకు పంత్‌ను దక్కించుకుంది లక్నో. అయితే.. మైదానంలోకి వచ్చేసరికి సీన్ రివర్స్ అయింది. పంత్ 9 మ్యాచుల్లో 100 పరుగులతో తీవ్రంగా నిరాశ పరిచాడు. ఓపెనర్‌గా, 4 వ స్థానంలో, 7వ స్థానంలో ఆడిన పంత్.. ఒకే ఒక హాఫ్ సెంచరీతో సరిపుచ్చాడు. 10 మ్యాచుల్లో లక్నో సారథి 0, 15, 2, 2, 21, 63, 3, 0, 4 పరుగులు స్కోర్ చేశాడు.

10 మ్యాచుల్లో 5 విజయాలు

ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగుతూ ఒత్తిడిని చిత్తు చేసే పంత్ ఈసారి ఎందుకనో తన మ్యాజిక్ చేయలేకపోతున్నాడు. తనబలమైన స్వీప్ షాట్లను నిక్కచ్చిగా ఆడలేక వికెట్ పారేసుకుంటున్నాడు. కెప్టెన్ ఇన్నింగ్స్‌లతో చెలరేగాల్సిన అతడు స్వల్ప స్కోర్‌కు వెనుదిరుగడంతో మిడిలార్డర్‌పై, టెయిలెండర్లపై భారం పడుతోంది.

ఇప్పటివరకూ 10 మ్యాచుల్లో 5 విజయాలు సాధించిన లక్నో ఆరో స్థానంలో ఉంది. చివరి నాలుగు మ్యాచుల్లో తప్పకుండా గెలిస్తేనే ప్లే ఆఫ్స్ బెర్తు దక్కుతుంది. ఈ నేపథ్యంలో పంత్.. గర్జించాలని యాజమాన్యం భావిస్తోంది. మే 4న పంజాబ్ కింగ్స్‌తో, మే 9న ఆర్సీబీతో, మే 14న గుజరాత్ టైటాన్స్‌తో, మే 18న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో పంత్ సేన తలపడనుంది.

## షాహిద్ అఫ్రిది అసలు రంగును

# బయటపెట్టిన డానిష్ కనేరియా..!

స్పోర్ట్స్ న్యూస్,28 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై పాకిస్తాన్ మాజీ కెప్టెన్ అఫ్రిది అడ్డగోలు వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై పాకిస్తాన్ మాజీ లెగ్ స్పిన్నర్ డానిష్ కనేరియా మండిపడ్డాడు.



మాజీ ప్లేయర్ అసలు రంగును బయటపెట్టాడు. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై పాకిస్తాన్ మాజీ కెప్టెన్ అడ్డగోలుగా మాట్లాడాడు. భారత్ ఎలాంటి ఆధారాలు లేకుండానే పాకిస్తాన్‌పై ఆరోపణలు చేయడం తనను నిరాశ పరిచిందని చెప్పాడు. ఇలాంటి చర్యలు ఉద్రిక్తతలు పెంచుతాయని.. శాంతి ప్రయత్నాలకు ఆటంకం కలుగుతుందని, ఇలాంటి చర్యలు ఉద్రిక్తతలను పెంచుతాయని పేర్కొన్నారు. నిందలు వేసే ఆట ఆడటానికి బదులుగా, భారత్ చర్చల్లో పాల్గొనాలని.. క్రికెట్‌ను రాజకీయాలకు దూరంగా ఉంచాలని చెప్పుకొచ్చాడు. అలాగే, దాడి జరిగిన పది నిమిషాల్లోనే ఇస్లామాబాద్‌పై న్యూఢిల్లీ నిందలు వేసిందని.. ఇస్లాం శాంతియుతంగా జీవించాలని బోధిస్తుందని.. పాకిస్తాన్ అలాంటి చర్యలకు మద్దతు ఇవ్వదని.. భారత్ తనను తానే నిందించుకోవాలంటూ వ్యాఖ్యానించాడు.

అయితే, అఫ్రిది వ్యాఖ్యలపై డానిష్ కనేరియా ఆగ్రహం వ్యక్తం చేశాడు. సోషల్ మీడియా వేదికగా అఫ్రిదిపై విరుచుకుపడ్డాడు. అతను (అఫ్రిది) ఎప్పుడు తీవ్రవాద ఆలోచనలతోనే ఉంటాడని.. అతనికి భారత టెలివిజన్స్, దేశంలో (పాకిస్తాన్)లో వేదిక ఇవ్వొద్దని వ్యాఖ్యానించాడు. అంతే కాకుండా తనను ఇస్లాం మతంలోకి మారమంటూ ఒప్పించేందుకు ప్రయత్నించాడని.. తనతో కలిసి భోజనం చేసేందుకు కూడా నిరాకరించాడని.. ఇది తనకు చాలా అవమానంగా అనిపించిందని కనేరియా ట్వీట్ చేశాడు. ఇంతకు ముందు హహల్గాం దాడికి పాకిస్తాన్ కారణమంటూ కారణమంటూ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పాక్తిసాన్ షాబాజ్ షరీఫ్‌ను సైతం వదల్లేదు. సోషల్ మీడియాలో తనపై వచ్చిన విమర్శలకు సైతం దీటుగా బదులిచ్చాడు. తాను హిందువునేనని.. అందుకు గర్వపడుతున్నట్లు తెలిపాడు. హిందువుగా జన్మించిన దేశం కోసం సేవ చేశానని, ఆడినట్లుగా పేర్కొన్నారు. ప్రపంచంలో హిందువులు ఎక్కడ నివసించినా, తమ దేశానికి విశ్వాసపాత్రులుగా, అంకితభావంతో ఉంటారని వ్యాఖ్యానించాడు.

## అంపైర్‌తో వాగ్వాదం..

# యువ క్రికెటర్‌పై 4 మ్యాచ్‌ల నిషేధం



స్పోర్ట్స్ న్యూస్,28 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):బంగ్లాదేశ్ యువ క్రికెటర్ తౌహిద్ హృదయ్ నిషేధానికి గురయ్యాడు. అంపైర్‌తో వాగ్వాదం కారణంగా ఈ యంగ్‌స్టర్‌ను బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నాలుగు మ్యాచ్‌లు సస్పెండ్ చేసింది. ఈ విషయాన్ని బీసీబీ ఆదివారం వెల్లడించింది. స్వదేశంలో జరుగుతున్న ఢాకా ప్రీమియర్ డివిజన్ క్రికెట్ లీగ్‌లో తౌహిద్ మహమ్మదీన్ స్పోర్టింగ్ క్లబ్‌కు సారథ్యం వహిస్తున్నాడు. ఇంతకుముందు ఒక మ్యాచ్‌లో అంపైర్‌తో వాగ్వాదం కారణంగా ఒక మ్యాచ్ నిషేధానికి గురయ్యాడు. ఇప్పుడు ఏకంగా అతడిపై నాలుగు మ్యాచ్‌ల సస్పెన్షన్ పడింది.

షేర్ ఏ బంగ్లా స్టేడియంలో గాజీ గ్రూప్ క్రికెటర్స్‌తో జరిగిన పోరులో తౌహిద్ అంపైర్లతో గొడవపడ్డాడు. తనను ఔట్‌గా ప్రకటించిన అంపైర్ల నిర్ణయాన్ని తప్పుపడుతూ వాగ్వాదానికి దిగాడు. ఔట్ అయినా సరే క్రీజు వీడకుండా అక్కడే ఉండి నిరసన తెలియజేశాడు. దాంతో, బంగ్లా క్రికెట్ నియమావళిని ఉల్లంఘించిన తౌహిద్‌పై మండిపడింది.

అతడు మరోసారి ఇలాంటి పొరపాటు చేయకుండా చూడాలనే ఉద్దేశంతో కఠిన నిర్ణయం తీసుకుంది. రూ.10 వేల జరిమానా విధించి.. ఒక డీమెరిట్ పాయింట్ కేటాయించింది. దాంతో, తౌహిద్ ఖాతాలో ఉన్న డీమెరిట్ పాయింట్ల సంఖ్య 8కి చేరింది. ఫలితంగా అతడు 4 మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. 24 ఏళ్ల హృదయ్ బంగ్లా తరఫున ఇప్పటివరకూ 77 మ్యాచ్‌లు ఆడాడు.

## తొలి కప్ వేటలో ఆర్సీబీ.. ఇంతకంటే

# మంచి తరుణం ఉండదేమో..!

స్పోర్ట్స్ న్యూస్,28 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):ఐపీఎల్ ఆరంభ సీజన్ నుంచి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మేటి జట్టే. కానీ, ఇప్పటికీ ఐపీఎల్ ట్రోఫీ ఆర్సీబీకి అందని ద్రాక్షనే. ఏకంగా మూడుసార్లు ఫైనల్ చేరినా టైటిల్‌ను మాత్రం ముద్దాడలేదు. టీమ్ నిండా హిట్టర్లు, విధ్వంసక ఆటగాళ్లు.. నిఖార్సైన పేసర్లు ఉన్నా సరే.. ఎందుకనో ఆర్సీబీని దురదృష్టం వెంటాడుతూ వస్తోంది. అయినా సరే నిరాశ చెందకుండా ఈ సాలా కప్ నమదే అనే స్లోగన్‌తో బరిలోకి దిగుతోందా జట్టు. చూస్తుంటే.. 18వ ఎడిషన్‌లో ఆ జట్టు కల సాకారమయ్యేలా ఉంది.



18వ ఎడిషన్‌లో బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. మూడు విభాగాల్లో అదరగొడుతున్న రజత్ పాటిదార్ బృందం వరుస విజయాలతో డబుల్ హ్యాట్రిక్ కొట్టి అగ్రస్థానం సాధించింది. ప్రస్తుతం 14 పాయింట్లతో టాప్‌లో ఉన్న ఆర్సీబీ తదుపరి నాలుగు మ్యాచుల్లో రెండు గెలిచినా ప్లే ఆఫ్స్ ఆడడం పక్కా.

ఆ ఓటమి మినహాయిస్తే..

ఐపీఎల్ ట్రోఫీ కోసం 17 ఏళ్లుగా నిరీక్షిస్తున్న బెంగళూరు 18వ ఎడిషన్‌లో చెలరేగి ఆడుతోంది. సొంత మైదానంలో తడబడినా.. పరాయి వేదికలపై పంజా విసురుతోంది. అయితే.. పంజాబ్ కింగ్స్‌పై చిన్నస్వామిలో దారుణ ఓటమి మినహాయిస్తే.. అన్ని మ్యాచుల్లో ఆర్సీబీ అదరగొట్టింది. ఆదివారం ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 163 పరుగుల ఛేదనలో 3 కీలక వికెట్లు పడినా విరాట్ కోహ్లీ నిలబడ్డాడు. కృనాల్ పాండ్యా(73 నాటౌట్) ఖతర్నాక్ ఇన్నింగ్స్‌తో జట్టును గెలిపించాడు. దాంతో, ఆర్సీబీ 18.3 ఓవర్లలోనే మ్యాచ్‌ను ముగించి 7వ విజయం ఖాతాలో వేసుకుంది. దాంతో 14 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచింది బెంగళూరు. తద్వారా రజత్ పాటిదార్ బృందం ప్లే ఆఫ్స్ బెర్తుకు మరింత చేరువైంది. మిగతా 4 మ్యాచుల్లో కనీసం రెండు గెలిచినా చాలు.. 18 పాయింట్లతో ప్లే ఆఫ్స్ ఆడడం ఖాయం.

సినిమా న్యూస్
epaper.krtvnews.com

# పద్మ భూషణ్ అవార్డు అందుకున్న బాలకృష్ణ



ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ .పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే.

తెలుగుదనం ఉట్టిపడేలా..

తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు బాలకృష్ణ. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి.

నట సార్వభౌముడు నందమూరి తారకరామారావు తనయుడిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి.. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ . గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏకైక అగ్ర నటుడిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

# అవకాశం కోసం ఏడాదిన్నర పాటు ఆఫీస్ బయట వేచి చూసిన నాని


వైవిధ్యమైన కథలు, పాత్రలను ఎంచుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతున్న యువ కథానాయకుడు నాని ఆయన నటుడు కాకముందు సహాయ దర్శకుడిగా పనిచేసిన సంగతి తెలిసిందే. బాపు దర్శకత్వంలో వచ్చిన 'రాధా గోపాళం' చిత్రానికి క్లాప్ అసిస్టెంట్‌గా కెరీర్‌ను మొదలు పెట్టిన నాని ఆ అవకాశం రావడం కోసం ఏకంగా ఏడాదిన్నర పాటు బాపు ఆఫీస్ ముందు రోజూ వేచి చూసేవారట.



"దర్శకులకు మనం ఏదోరకంగా కనిపిస్తూ ఉంటే మర్చిపోకుండా ఉంటారని అనుకునేవాడిని. అందుకు ఏం చేయాలా?అని ఆలోచించా. దీంతో రోజూ ఉదయం 9గంటల కల్లా బాపుగారి ఆఫీస్‌కు వెళ్లేవాడిని. బయట ఉండే కుర్చీల్లో కూర్చొని వాళ్లు ఎప్పుడెప్పుడు బయటకు వస్తారా? అని ఎదురు చూస్తూ ఉండేవాడిని. ఒక్కోసారి రాత్రి 7 గంటల వరకూ వేచి చూసేవాడిని. ఆ సమయంలో నాకు కొంచెం పొట్ట ఉండేది. అలా వేచి చూడటం వల్ల అది మొత్తం పోయింది. ఎలాగంటే, లంచ్ టైమ్‌లో అందరూ ఆఫీస్ నుంచి బయటకు వస్తారు. ఆ సమయంలో నేను బయటకు వెళ్తే ఎవరికీ కనపడను. అందుకని ఏడాదిన్నర పాటు మధ్యాహ్నం భోజనం చేయకుండా బాపుగారు, ఆయన టీమ్ వచ్చినప్పుడు కనపడాలని అలాగే ఉండేవాడిని. చివరిగా ఫైనల్‌గా 'వీడు వదిలేలా లేడు' అని భావించి 'రాధాగోపాళం' చిత్రానికి క్లాప్ అసిస్టెంట్ పోస్ట్ ఇచ్చారు. అది నాకు దక్కిన అదృష్టం. ఎందుకంటే బాపుగారి స్కూలు నుంచి నా కెరీర్ మొదలు పెట్టాలననే ఫీలింగ్ ఎప్పటికీ మర్చిపోను" అని నాని ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.

నాని సినిమాల విషయానికొస్తే, శైలేష్ కొలను దర్శకత్వంలో ఆయన నటించిన తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. శ్రీనిధిశెట్టి కథానాయిక. మే1 ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. 'హిట్' సిరీస్‌లో భాగంగా వస్తున్న మూడో చిత్రమిది. ఇందులో అర్జున్ సర్కార్ అనే పోలీస్ ఆఫీసర్‌గా నాని కనిపించనున్నారు. దీని తర్వాత శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ప్యారడైజ్'లో నాని నటించనున్నారు.

# త్రీడీలో జగదేకవీరుడు అతిలోకసుందరి



ఈ మధ్య తెలుగులో రీ-రిలీజ్ సినిమాల హవా రెట్టింపయ్యింది. పాత క్లాసిక్ హిట్‌లను 4కె టెక్నాలజీతో కొత్తగా ముస్తాబు చేసి తిరిగి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాయి ఆయా చిత్ర బృందాలు. ఇప్పుడీ కోవలోనే కొత్తగా 'జగదేకవీరుడు అతిలోకసుందరి' త్రీడీ సొబగులద్దుకుని సినీప్రియుల్ని మురిపించేందుకు సిద్ధమవుతోంది. కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు రాఘవేంద్రరావు కలయికలో వైజయంతీ మూవీస్ నిర్మించిన క్లాసిక్ చిత్రమిది. శ్రీదేవి కథానాయిక. మే 9వ తేదీతో ఈ సినిమా విడుదలై 35ఏళ్లు పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో మరోసారి అదే తేదీకి ఈ చిత్రాన్ని 2డీతో పాటు 3డీ వెర్షన్‌లో విడుదల చేసేందుకు చిత్ర వర్గాలు సిద్ధమయ్యాయి. ఈ విషయాన్ని వైజయంతీ సంస్థ సామాజిక మాధ్యమాల వేదికగా అధికారికంగా ప్రకటించింది. ఓ చక్కటి సోషియో ఫాంటసీ కథతో భారీ విజువల్ వండర్‌లా ముస్తాబైన ఈ సినిమా అప్పట్లో బాక్సాఫీస్ ముందు భారీ విజయాన్ని అందుకుంది. ఇప్పుడిది ఇన్నేళ్ల తర్వాత త్రీడీలో రానుండటం ప్రేక్షకుల్లో ఆసక్తిరేకెత్తిస్తోంది.

# ఏకైక హిట్ మూవీ.. 'ఎల్ 2' బడ్జెట్ వెల్లడించిన నిర్మాతలు

మోహన్‌లాల్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'లూసిఫర్'. దానికి కొనసాగింపుగా రూపొందిన తాజా చిత్రమే 'ఎల్2: ఎంపురాన్' . ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం మంచి ఆదరణ సొంతం చేసుకుంది. ఈ సినిమా బడ్జెట్‌ను ప్రచారాల్లో కూడా ఎక్కడా చెప్పలేదు. తాజాగా నిర్మాత దీని బడ్జెట్‌ను వెల్లడించారు. రూ.175 కోట్లతో దీన్ని తెరకెక్కించినట్లు తెలిపారు. మలయాళం ఇండస్ట్రీలోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందించిన చిత్రం ఇదేనని పేర్కొన్నారు.



2025లో మలయాళ ఇండస్ట్రీ ఆశించిన విజయాలను అందుకోలేకపోయింది. తొలి మూడు నెలలు విడుదలైన వాటిల్లో అధిక శాతం సినిమాలు పరాజయం పాలయ్యాయి. మార్చిలోనూ మొత్తం 15 సినిమాలు విడుదల కాగా.. 14 సినిమాలు నిరాశను మిగిల్చాయని నిర్మాత సంఘం పేర్కొంది. 'ఎల్ 2: ఎంపురాన్' మాత్రమే విజయాన్ని సాధించిందని కేరళ చలన చిత్ర నిర్మాతల సంఘం తాజాగా వెల్లడించింది. వసూళ్లపరంగానూ మలయాళ ఇండస్ట్రీలో ఈ చిత్రం రికార్డును నెలకొల్పిందని తెలిపింది. మార్చి 27న 'ఎల్2:ఎంపురాన్' తెలుగు, మలయాళం, కన్నడ, తమిళ్‌లో ప్రేక్షకుల ముందుకువచ్చింది. నాలుగున్నర రోజుల్లోనే రూ.200 కోట్ల క్లబ్‌లో చేరిన ఈ సినిమా మొత్తం రూ.262 కోట్లకు పైగానే వసూలు చేసింది. ప్రస్తుతం 'జియో హాట్‌స్టార్'వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

# నవ్విస్తూ.. భయపెడుతూ



శుభం'తో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి సమంత. ఇది ఆమె సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రం మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం ఈ చిత్ర ట్రైలర్‌ని విడుదల చేశారు . ఆ ప్రచార చిత్రంలో కనిపించిన సన్నివేశాల్ని బట్టి.. ఇది వినోదం నిండిన హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైనట్లు అర్థమవుతోంది. ఓ ఊర్లోని మహిళలంతా ఒక సీరియల్ చూస్తూ దెయ్యం పట్టినట్లుగా ప్రవర్తించడం.. వాళ్ల బారి నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు ఆ ఊర్లోని మగవాళ్లంతా అష్టకష్టాలు పడటం.. ఆఖర్లో సమంత మాతాజీగా ప్రత్యేక పాత్రలో కనిపించడం ట్రైలర్‌లో ఆకర్షణగా నిలిచాయి. ఈ సినిమాకి సంగీతం: క్లింటన్ సెరెజో, నేపథ్య సంగీతం: వివేక్ సాగర్, ఛాయాగ్రహణం: మృదుల్ సుజిత్ సేన్.

# వింక్ బ్యూటీకి మళ్లీ పెరుగుతున్న క్రేజ్..

మలయాళీ ముద్దుగుమ్మ ప్రియా ప్రకాశ్ వారియర్ ఒకప్పుడు సోషల్ మీడియాని షేక్ చేసింది. ఒరు ఆదార్ లవ్ సినిమాలోని కన్ను గీటే సన్నివేశంతో ఓవర్ నైట్ స్టార్‌డం అందిపుచ్చుకుంది. ఆ ఒక్క కన్నుగీటుతోనే పాన్ ఇండియా గుర్తింపు దక్కించుకుంది ప్రియా ప్రకాశ్ వారియర్. ఆ తర్వాత పలు సినిమాలలో నటించింది. అయితే 2018లో గూగుల్‌లో ఎక్కువగా వెతికిన సెలబ్రిటీగా పేరు తెచ్చుకుంది ప్రియా వారియర్. అంతేకాదు ఒక్క రోజులో 6 లక్షల మందికి పైగా ఫాలో అయిన ఏకైక నటిగా రికార్డు సృష్టించింది ప్రియా వారియర్. తెలుగు, తమిళం, హిందీ భాషలలో హీరోయిన్‌గా పలు సినిమాల్లో నటించినా పెద్దగా సక్సెస్‌లు దక్కించుకోలేక పోతున్న ఈ అమ్మడు ఇటీవల తమిళ్ స్టార్ హీరో అజిత్ నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో గెస్ట్ రోల్ పోషించింది



అలానే ఐటెం సాంగ్‌లోను కనిపించి తన డ్యాన్స్‌తో అదరగొట్టింది. సినిమాలో కనిపించింది కొద్ది సమయం అయినా కూడా ప్రియా ప్రకాశ్‌కి మాత్రం మంచి గుర్తింపు లభించింది. ఈ సినిమాలో ప్రియా ప్రకాశ్ వారియర్ నిత్య పాత్రలో నటించగా, ఆమె 'తొట్టు తొట్టు' పాటలో అదిరిపోయే డ్యాన్స్ చేసింది. ఆమె డ్యాన్స్‌కు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. ఈ సాంగ్‌లో స్టెప్పులు కన్ను గీటడానికి మించి వైరల్ అవుతున్నాయి. తాను ఎంతగానే అభిమానించే అజిత్ చిత్రంలో భాగం కావడాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని ప్రియా ప్రకాశ్ చెప్పుకొచ్చింది.

'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమా తర్వాత ప్రియా ప్రకాష్ వారియర్‌కి మరిన్ని ఆఫర్లు తెచ్చి పెట్టే అవకాశాలు ఉన్నాయని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అజిత్ గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా బాక్సాఫీస్ దగ్గర దాదాపుగా రూ.200 కోట్ల వసూళ్లు సాధించినట్లు సమాచారం అందుతోంది. ఆ స్థాయి వసూళ్లు నమోదు కావడంతో మాత్రమే కాకుండా సినిమాలో ఆమె పాత్రకు, ఆమె ఐటెం సాంగ్‌కి మంచి గుర్తింపు దక్కిందని ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. చాలా మంది ఈ పాటను షార్ట్ వీడియో లేదంటే రీల్స్‌గా షేర్ చేస్తున్నారు. తద్వార ప్రియా ప్రకాష్ వారియర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com